


## ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా రమేష్ బాబు

హుజూర్నగర్ (గరిడేపల్లి), జూలై 17, ప్రభాతవార్త

ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా ప్రమోషన్ పొందిన ఓ.వి రమేష్ బాబును హుజూర్నగర్ డివిజన్ ఇరిగేషన్ శాఖ

2వ పేజీలో..


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 18, జూలై 2025 | 16 పేజీలు





# స్థానిక సమరానికి.. సన్నద్ధం

2 లో..

### స్థానిక స్థానాల్లో అగ్రగామి నల్లగొండ

- జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాల్లో ప్రథమ స్థానం
- స్థానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు
- ఎన్నికల మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు
- ముందుగా జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు జరిగే అవకాశం

ఎప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరం జరిగే ముహూర్తం దగ్గర పడింది. త్వరలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనెల 16న ప్రభుత్వము రాష్ట్రంలోని జెడ్పిటిసి, ఎంపీటీసీ, జిల్లా పరిషత్ స్థానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ నెలాఖరులో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో 31 జడ్పీలు, 566 జెడ్పిటిసి స్థానాలు, 566 ఎంపీపీలు, 5,773 ఎంపీటీసీ స్థానాలు, 12,778 గ్రామపంచాయతీలు, 1,12,694 వార్డుల సంఖ్య నిర్ణయిస్తూ ఖరారు చేశారు. జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాలలో నల్లగొండ జిల్లా రాష్ట్రస్థాయిలో అగ్రభాగాన నిలిచింది. అత్యధిక స్థానాలతో నల్లగొండ ప్రథమ స్థానంలో నిలవగా అత్యల్ప స్థానాలతో ములుగు జిల్లా చివరి స్థానంలో నిలిచింది.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నల్లగొండ జిల్లాలో ఒక జడ్పి, 33 జెడ్పిటిసిలు, 33 ఎంపీపీలు, 353 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్న స్థానాల్లో నల్లగొండ నమోదయింది. సూర్యాపేట జిల్లాలో ఒక జెడ్పి, 23 జడ్పిటిసిలు, 23 ఎంపీపీలు, 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక జడ్పీ, 17 జెడ్పిటిసిలు, 17 ఎంపీపీలు, 178 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయంగా చైతన్యవంతమైనది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలతో పాటు ఎన్నో ఉద్యమాలు

## చూపులన్నీ ఆకాశం వైపే

- ముఖం చాటేసిన మేఘాలు
- పాతాలానికి పడిపోయిన భూగర్భ జలాలు
- ఉట్టిపోతున్న బోరుబావులు
- నీరు లేక వెలవెలబోతున్న చెరువులు, కుంటలు
- నీరు లేక పశువుల మేతగా మారిన నారుమళ్లు
- ఆశలన్నీ రిజర్వాయర్ నీటి సరఫరా పైనే

గుండాల, ప్రభాతవార్త

వరుణ దేవుడు కరుణించకుండా ముఖం చాటేశారు. పచ్చటి పంట పొలాలతో దర్శనం ఇవ్వాల్సిన పంట చేళ్ల అన్ని నేడు బీటలు బారి ఎండిపోతున్నాయి. జిల్లాలో ఏ పల్లె చూసినా ముదిరిపోతున్న నారుమళ్లను పశువుల మేతగా మారుతున్న దృష్యాలే దర్శనం ఇవ్వాల్సిన దుస్థితి నెలకొంది. నిండు వర్షాకాలంలో నీటి వనరులతో కలకలాడాల్సిన చెరువులు, కుంటలు తాగునీరు లేక వెలవెలబోతున్నాయి. తలాపున రిజర్వాయర్‌లు ఉన్నా మత్తడి దునుకపోతుం డటంతో తాగునీటి కోసం అన్నదాతలు



2వ పేజీలో..

## కుదరని డీల్

- పెండింగ్‌లో 93 డాక్యుమెంట్లు
- ఏసీబీని ఆశ్రయించిన బాధితులు
- బీబీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు
- లెక్క తేలని 61,430 నగదు స్వాధీనం
- కొనసాగుతున్న ఏసీబీ బృందం తనిఖీ



2 లో..

బీబీనగర్ జులై 17 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక దాడులను గురువారం నిర్వహించారు. ఏసీబీ డిఎస్పి జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో మధ్యాహ్నం నుండి ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. డి.ఎస్.పి జగదీష్ చంద్ర ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. సబ్ రిజిస్ట్రార్ తాటికొండ నరేష్ 93 డాక్యుమెంట్లు రిజిస్టర్ చేసుకున్న డాక్యుమెంట్లను తన వద్ద ఉంచుకొని, డీల్




## స్థానిక సమరానికి సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించిన జిల్లాగా చరిత్రలో నిలిచిపోయిం ది. కమ్యూనిస్టు ఉద్యమాలు కూడా పెద్ద ఎత్తున జిల్లాలో జరిగిన సంగతి అందరికీ తెలిసిందే. దీంతో రాజకీయంగా కూడా చైతన్యవంతమైన జిల్లాగా పేరొందింది. ప్రభుత్వము మండల పరిషత్తులకు సంబంధించి స్థానాలను ఖరారు చేయడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్కసారిగా పొలిటికల్ హీట్ పెరిగింది. ఇక ఎన్నికలలో పోటీ చేయాలనుకున్న నాయకులంతా రాజకీయ సమీకరణలో నిమగ్నయ్యారు. రాజకీయ పరిస్థితులను అవగతం చేసుకుంటూ ఎన్నికల కథనరంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. మండల పరిషత్ , జిల్లా పరిషత్తు ఎన్నికలు పార్టీ పరంగా జరగనున్నందున వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికల సమరానికి సన్నద్ధమవుతున్నారు. ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు జరగటం ఖాయం అంటున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను వేగవంతం చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ యంత్రాంగాన్ని సిద్ధం చేస్తుంది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ప్రధానమైన సూచనలు జారీ చేసింది. ఎన్నికలకు అవసరమైన మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లు, జెడ్పి సీఈఓ లు, డిపిఓలకు పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. బ్యాలెట్ పేపర్లకు అవసరమైన గులాబీ, తెలుపు రంగు పేపర్, పేపర్ సీల్స్, అడ్రస్ టాగులు, హ్యాండ్ బుక్స్, స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫామ్ లు, కవర్స్, తదితర మెటీరియల్సును ఇప్పటికే జిల్లా పరిషత్, డిపిఓ కార్యాలయాలకు పంపారు. ఎన్నికల మెటీరియల్ సక్రమంగా ఉన్నాయా లేదా మరోసారి చూసుకొని సిద్ధంగా పెట్టుకోవాలని సూచించారు. ఇక బీసీ రిజర్వేషన్ల పెంపు ఆర్డినెన్స్ పై న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా తీసుకోవలసిన చర్యలపై నిపుణులతో ప్రభుత్వము సంప్రదింపులు చేస్తున్నట్లు తెలుస్తుంది. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అంశాన్ని లోతుగా పరిశీలిస్తున్నారు. శాసనసభలో చేసిన తీర్మానాలను రాష్ట్రపతికి పంపి ఆర్డినెన్స్ చేసేలా ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ప్రభుత్వము బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉండడంతో ప్రభుత్వము లోతుగా పరిశీలిస్తుంది. పెరిగిన గ్రామ పంచాయతీలను కలుపుకొని సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 868, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న ఒదున ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. మండలాన్ని యూనిట్ గా తీసుకొని రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. 42!! బీసీల రిజర్వేషన్లకు సంబంధించి ఆర్డినెన్స్ ఒకే కాగానే వెంటనే రిజర్వేషన్లు ఖరారు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. సర్పంచుల రిజర్వేషన్లు కూడా మండల యూనిట్ గా ఖరారు చేయనున్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బందిని కూడా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసే పనుల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు నిమగ్నమయ్యారు. గత ఫిబ్రవరిలో ఎన్నికల సిబ్బందికి సంబంధించి ఆర్డర్లు ఇచ్చినప్పటికీ ఎన్నికలు వాయిదా పడడంతో తిరిగి సిబ్బందిని నియమించే దిశగా చర్యలు చేపట్టారు. ఏదిఏమైనాప్పటికీ ఈ నెలాఖరున నోటిఫికేషన్ లో షెడ్యూల్ను విడుదల చేస్తూ ఆగస్టు మొదటి వారంలో ఎన్నికలు నిర్వహించే దిశగా ప్రభుత్వము చర్యలు చేపట్టటంతో రాజకీయ పక్షాల్లో ఎన్నికల హడావుడి ప్రారంభమైంది.

## చూపులన్నీ ఆకాశం వైపే..

(మొదటి పేజీ తరువాయి..)

హరిగోసలు పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూర్, మోటకొండూరు, ఆలేరు తదితర మండలాల్లోని వ్యవసాయ రైతాంగం పూర్తిగా పక్కనే ప్రవహించే బిక్కేరు వాగునే నమ్ముకుని సేద్యం చేయడం ఇక్కడి రైతాంగానికి ఆనవాయితి. వరుణ దేవుడు ముఖం చాటేసి భూగర్భ జలాలు పాతాలానికి పడిపోయి బోరుబావులన్నీ ఎండిపోతున్నాయి. యాదాద్రి జిల్లాలో మూసీ పరివాహక గ్రామాలు మినహా మిగిలిన గ్రామాల్లో కరువు కరాల నృత్యం చేస్తుంది. జిల్లాలో సుమారుగా 2.90 లక్షల ఎకరాల్లో సాగు చేయాల్సి ఉంటే నేడు 40 వేల ఎకరాలు దాటి సాగు చేయలేని దుస్థితి జిల్లాలో కొట్టోచ్చినట్లు కన్పిస్తుంది. ఇదిలా ఉంటే జిల్లాలో 34347 ఎకరాల్లో నారుమళ్లు పోసినట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నా జిల్లా వ్యాప్తంగా కేవలం 41 వేల ఎకరాల్లో మాత్రమే సేద్యం చేసినట్లు సమాచారం. జిల్లాలో అత్యధికంగా బీబీనగర్ మండలంలో సేద్యం చేసినట్లు అధికారుల లెక్కలు వెల్లడిస్తుంటే కేవలం తుర్కపల్లి మండలంలో 75 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు వేసినట్లు తెలియవచ్చింది. కదిలే మబ్బులను ఆశగా ఎదురు చూస్తూ కాలం వెల్లదీయాల్సిన దుస్థితి రైతాంగానికి నెలకొంది. రూ.కోట్లు వెచ్చించి గుండాల మండలానికి సాగునీటి వనరులకు పెద్ద దిక్కు అయిన నవాబుపేట రిజర్వాయర్‌ను నిర్మించినప్పటికీ దేవాదుల ప్రాజెక్టు నుంచి నిండు వర్షాకాలంలో సైతం చుక్క నీరు వదులకపోవడంతో ఈ మండలంలోని చెరువులు, కుంటలు నీరు లేక బీటలుబారి ఎండిపోయి వెలవెలబోతున్నాయి. ఆలేరు నియోజకవర్గంలోని వ్యవసాయ రైతాంగానికి పెద్ద దిక్కు అయిన బిక్కేరు వాగులో జలాశయం పాతాలానికి పడిపోవడంతో అన్నదాతల ఆశలు అడియాశలు అవుతున్నాయి. అన్నదాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిప్పుల కొలిమిగా మండే మండుటెండల్లో సాగునీటి వనరులను గందమల్ల రిజర్వాయర్ నుంచి ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య విడుదల చేయించడంతో అన్నదాతల కన్నీళ్లు తొలగిపోయాయి. ఈ బిక్కురు వాగుకు సమీపంలో గల గ్రామాల రైతులు పంటలు ఎండిపోకుండా భూగర్భ జలాలు అందడంతో ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేసి రుణం తీర్చుకున్న సంఘటనలు లేకపోలేదు. నిండు వర్షాకాలంలో తలాపునే ఉన్న నవాబుపేట రిజర్వాయర్, గందమల్ల రిజర్వాయర్‌ల నుంచి సాగునీటి జలాలను విడుదల చేసి నారు ఎండిపోతు.. మూగ జీవాలకు మేతగా మారుతున్న దృష్యాలను శాశ్వతంగా రూపుమాపుతారని ఎమ్మెల్యేపై ఈ ప్రాంత రైతాంగం గంపెడు ఆశలు పెట్టుకుంది.

# మహిళల్లో రక్తహీనతను నివారించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యం శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి



**ఖమ్మం జూలై 17, ప్రభాతవార్త:** మహిళల్లో రక్త హీనతను నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. ఐ.డి.ఓ.సి. లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్. చందు నాయక్ ఆధ్వర్యంలో బస్తీ దవఖాన డాక్టర్లకు ప్రత్యేకంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల వైద్య సేవల నిమిత్తం ప్రత్యేకంగా బస్తీ దవఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా బస్తీ దవఖానాల్లో ఓపీ, ప్రాథమిక రోగ నిర్ధారణ పరీక్షలు, గర్భిణీలు, బాలింతలకు పరీక్షలు, టీకాలు వేయడం, కుటుంబ నియంత్రణ కౌన్సెలింగ్, రక్త హీనత, షుగర్, బీపీ, క్యాన్సర్ పరీక్షలు, ఇతర ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య పరిరక్షణ, అవగాహన,చైతన్యంతో కూడిన అనేక రకాల వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు సమయం ప్రకారం ప్రజలకు అందుబాటులో వుండి సేవలు అందించాలని అన్నారు ప్రజల నుండి కంప్లైంట్స్ వస్తే చర్యలు తీసుకుంటామని, ఓ.పి. తగ్గకుండా ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్ ను డైరెక్టర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశానుసారం జిల్లా డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. గా నియమితులైన సందర్భంగా బస్తీ డాక్టర్లు ఘనంగా సన్మానించారు. డా. చందు నాయక్ నియామకం వల్ల నాకు అదనంగా బలం చేకూరిందని, వైద్య సేవల్లో వారి అపార అనుభవం ఖమ్మం జిల్లా ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా వుంటుందని, వారి నిబద్దత, నైపుణ్యం చాలా ప్రత్యేకమైనదని, అన్ని విషయాల్లో వైద్య ఆరోగ్యాశాఖ రాష్ట్రంలోనే ముందు వరసలో ఉండడానికి అవకాశం ఏర్పడిందని ఈ సంధర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్, ఎన్.హెచ్.ఎం.డి.పి.ఎం. దుర్గ, బస్తీ డాక్టర్లు పాల్గొన్నారు.



## కుదరని డీల్

(మొదటి పేజీ తరువాయి..)

కుదిరించుకునేందుకు ప్రయత్నించిన డీల్ కుదరనందునే బాధితులు ఏసీబీ నీ ఆశ్రయించారని, వచ్చిన ఫిర్యాదు వాస్తవమేనని నిర్ధారించుకోవడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని ఉన్నత అధికారులకు వివరించడంతో వారి ఆదేశాల మేరకు బీబీనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాడులు చేపట్టడం జరిగిందని ఏసీబీ డిఎస్పి వివరించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా 12 మంది డాక్యుమెంట్ రైటర్లు, వారి ఏజెన్సీలకు కార్యాలయం పనుల్లో భాగస్వాములను చేస్తూ డీల్ కొనసాగిస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లెక్కకు రాని 61,430 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కార్యాలయంలో నిర్వర్తించాల్సిన రికార్డులను సక్రమంగా నిర్వహించకపోవడం, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఏసీబీ దాడులు సాయంత్రం పొద్దుపోయే వరకు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే విచారణ చేసి సాక్షాదారాలు పరిశీలించి నిర్ధారణలో నిజమైతే సంబంధిత శాఖ అధికారులపై దాడులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదు చేసిన వ్యక్తుల వివరాలు దాడులు కొనసాగించే వరకు గోప్యంగా ఉంచడం జరుగుతుందని వెల్లడించారు. తెలంగాణ ఫేస్బుక్, ఏసీబీ తెలంగాణ ట్విట్టర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.

## ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా రమేష్ బాబు

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. రమేష్ బాబు మొదట ఎన్ఎస్పి జేఈ గా నేరేడుచర్లలో పనిచేశారు. అనంతరం మిర్యాలగూడ డి ఈ గా పనిచేసి, ఎస్ ఎల్ బి సి నల్గొండ ఈఈ గా, అక్కడ నుంచి ఎస్ఎల్బీసీ నల్గొండ ఎస్ ఈ గా పనిచేశారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా సి ఈ గా పనిచేస్తున్న రమేష్ బాబును రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ శాఖలో ఇంజనీర్ ఇన్ చీఫ్ గా నియమించింది. పదోన్నతి పొందిన రమేష్ బాబు ను హుజూర్నగర్ ఇరిగేషన్ శాఖ డివిజన్ 3 పరిధిలోని ఈ ఈ, డి ఈ ఈ లు, ఏ ఈ ఈ లు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా నియమించబడిన రమేష్ బాబును పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## చట్టాలపై అవగాహన అవసరం

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలో దానవాయిగూడెంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలను ఉద్దేశించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్యం కార్యద కె.వి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చట్టా లపై అవగాహన పెంచుకోవాలని, బాలికలు వారి పై జరుగుతున్న అకృత్యాల్ని అప్రమత్తంగా ఉండాలని గుడి టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు ఎవరైన ఏదైన కేసులలో బాధితులయితే వారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని అలాగే ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన పేదలకు అందేలా చూస్తామని తెలిపారు. నియ్బ చట్టం గురించి వివరిస్తు ఫోన్లకు (అకర్షితులు కావద్దని, శ్రద్ధగా చదువుకోవలని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో (పిన్సిపల్ ఖివిజయదుర్గ మరియు పారా లీగల్ వలంటీర్లు నాగమణి, కొమలత పాల్గొన్నారు.

## ఫిర్యాదు చేసిన గంటలోనే ఆటోలో మర్చిపోయిన అభరణాలను అప్పగించిన పోలీస్ సిబ్బంది

పెద్దవూర జూలై 17 ప్రభాతవార్త

పెద్దవూర మండలం పర్వేదుల గ్రామానికి చెందిన వేముల సింహాచలం అను ఆమె తన భర్త కనకయ్యతో కలిసి గురువారం మిర్యాలగూడలో తన కుమారుడు ఇంటికి వెళ్తున్నారు. 2.5 తులాల బంగారు తాడు, 15 తులాల వెండి కాళ్ళ పట్టీలు, రెండు తులాల వెండి మెట్టలు, చిన్న ముక్కుపుడక తీసుకొని ఒక సంచిలో పెట్టుకొని పర్వేదుల గ్రామం వద్ద అందాద 10 గంటల సమయంలో ఒక ఆటో ఎక్కి పెద్దవూరకు వచ్చారని పోలీసులు తెలిపారు. అక్కడ తొందరపాటులో ఆటో దిగి బంగారు వెండి ఆభరణాలు గల సంచిని ఆటోలోనే మర్చిపోయారు. కొద్దిసేపటి తర్వాత సంచి మర్చిపోయిన విషయం తెలుసుకొని వెంటనే పెద్దవూర ఎస్సై కి విషయం తెలిపారు. పెద్దవూర ఎస్ఐ వెంటనే పెద్దవూర టౌన్లో, పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసినటువంటి సీసీ కెమెరాలు పరీక్షించి, దంపతులు వచ్చిన ఆటోను గుర్తించారు. ఆలోపే ఆటో మల్లెపల్లి, చింతపల్లి మీదుగా హైదరాబాద్ వెళుతున్నట్లు గుర్తించి చింతపల్లి పోలీస్ వారికి సమాచారం తెలియజేశారు. అలానే పోలీస్ స్టేషన్ సిబ్బందిని అక్కడికి పంపించారు. ఆటోను మాల్ పట్టణం వద్ద గుర్తించి పెద్దవూరకి తీసుకు వచ్చారు. అనంతరం అట్టి బంగారు వెండి అభరణాలను సింహాచలం, కనకయ్యలకు అప్పగించడం జరిగింది. కేవలం గంట సమయంలోనే మర్చిపోయిన బంగారు వెండి ఆభరణాలను గుర్తించి తీసుకువచ్చిన పెద్దవూర పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఇద్దయ్య కానిస్టేబుల్ కిషన్, లోకేష్ రెడ్డి, రాజు, వెంకన్న, శ్రీకాంత్ , సైదిరెడ్డి, హౌజానాయక్ లను ఎస్ఐ ప్రసాద్ అభినందించారు. బంగారు వెండి ఆభరణాలు అప్ప చెప్పినందుకు దంపతులు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపినారు.



## నేరాలు-దారుణాలు

### అనుమానాస్పదంతో యువకుడు మృతి

మిర్యాలగూడ,17జూలై,(ప్రభాతవార్త):



నాంపల్లి మండలం దామెర గ్రామానికి చెందిన బత్తుల సైదులు(26) అనుమానా స్పదంతో మృతి చెందినట్లు మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. మర్రిగూడ మండలం గిరి సరిత అనే మహిళ ఇంటిముందు పురుగుల మందు తాగి చనిపోయినట్లు తెలిపారు. మృతుడి తండ్రి బత్తుల నరసింహా ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సాగర్ ఎస్ సి హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూలై 17



నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహ విద్యార్థులకు గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. నాగార్జునసాగర్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం మలేరియా, డెంగ్యూ జ్వరాలపై, అవి రావడానికి కారణమైన దోమల నిర్మూలన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుభ్రత పరిశుభ్రత లో భాగంగా చేతులు శుభ్రపరచుకునే విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. వసతీ గృహం పరిసర ప్రాంతాలు నివాస గదులను దోమలు పెరగకుండా పరిశుభ్రత పాటిస్తూ నివారణ చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో యు ఎఫ్ డబ్ల్యు సి వైద్య సిబ్బంది లింగయ్య, తిరుమల చారి, గంగా బాయి తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయం అభినందనీయం: మండల విద్యాధికారి



హాలియా, ప్రభాతవార్త, జూలై 17:

ప్రభుత్వ పాఠశాలలకు దాతలు చేస్తున్న సహాయం అభినందనీయం అని మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. గురువారం అనుముల మండలంలోని హజారిగూడెం(రత్నాతిరుపతి) ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు హజారిగూడెం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ లు జానపాటి వెంకటేష్, జానపాటి శేఖర్, జానపాటి భాస్కర్ ల సహకారం తో ఏర్పాటు చేసిన షూ, నోట్ బుక్స్, పరీక్ష ప్యాడ్స్ తో పాటు ఇతర సామాగ్రిని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం ఐతేనే నిరుపేదలైన విద్యార్థులకు మెరుగైన విద్య అందు తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతరం దాత భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు నిరుపేదలైన విద్యార్థులే వస్తారని వారిని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు బోధించాలని ఆయన కోరారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలపెట్టినప్పుడు మాత్రమే ప్రభుత్వ బడుల బలోపేతం సాధ్యం అవుతుందని అన్నారు. అనంతరం ఎంఈవో దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ షేక్ జబీన్ జలీల్ పాషా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యం. ప్రకాశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్. శ్రీలక్ష్మీ, ఉపాధ్యాయురాలు పి.దివ్య శ్రీ, సీఆర్పీ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, విజయలక్ష్మి, మోదాల ఆంజనేయులు, నాగరాజు, జలీల్, మంగమ్మ, సైదమ్మ, అంజమ్మ, సమీనా, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి: యడవల్లి విజయేందర్ రెడ్డి

హాలియా, ప్రభాతవార్త, జూలై 17:

స్థానిక సంస్థల ఎన్నికలకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవెల్లి విజయేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలం పాలెం, రా మడుగు గ్రామాల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు పరచడంలో విఫలం అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకుందన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై పోలీసులతో అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని అక్రమ కేసులకు భయపడేది లేదని, కార్య కర్తలకు అండగా ఉండి కాపాడుకుంటామని అన్నారు. కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, ఊర్లుగొండ, వెంకటయ్య, చేగొండికృష్ణ, మజ్జిగ వెంకటరామిరెడ్డి, పిల్లకంటి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్నం నాగరాజు గౌడ్, చిన్నబోయిన నాగరాజు, జక్కుల శ్రీనివాస్, చక్ర రమేష్, మండల యూత్ అధ్యక్షుడు కట్నం నాగరాజు, గౌరు సాయి, వెంకన్న, నర్సిరెడ్డి, లక్ష్మయ్య, రామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు, సైదయ్య, రాజుపాల్, నాగరాజు లింగయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా బొడిగె సైదులు గౌడ్, ప్రత్యేక ఆహ్వానితుడిగా జిల్లా యాదయ్యకు ఎన్నిక

**చిట్యాల రూరల్, జూలై 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు గౌడ్ సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా, అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య సీపీఐ జిల్లా ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నికయ్యారు. బుధవారం దేవరకొండలో జరిగిన సీపీఐ 23వ జిల్లా మహాసభలలో ఇద్దరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సీపీఐ నేతృత్వంలో బలమైన ఉద్యమాలు చేపడతామన్నారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో కార్య కర్తల్ని సంఘ టితం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. తమ ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.




## మూసి నీరు విడుదల

**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 17**

రేపు 18/07/2025 శుక్రవారం రోజున ఉదయం 8:00గంటలకు మూసీ కుడి కాల్వ ద్వారా నకిరేకల్ అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు వేముల వీరేశం మూసి నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమం కలదు, కావున రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు,కిసాన్ కాంగ్రెస్, యూత్ ఎన్ఎస్ యుఐ,మహిళా అన్ని విభాగాల నాయకులు, రైతులు,హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము.

## గౌడ హక్కుల సాధన కు సాంస్కృతిక విభాగం చొరవ తీసుకోవాలి:

జనగాం రవీందర్ గౌడ్



**చిట్యాల, జూలై 17, ప్రభాతవార్త** గౌడ కులస్తుల హక్కుల సాధనలో సాంస్కృతిక విభాగం కీలక పాత్ర పోషించాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్ అన్నారు. చిట్యాలలో గురువారం జరిగిన ఆ సంఘం జిల్లా సాంస్కృతిక విభాగ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఈ విభాగం ద్వారా మేలైన మార్పులు సాధ్యమవుతాయన్నారు. ఈ సందర్భంగా కొత్త కమిటీని ప్రకటించారు. ఇందులో వంగాల సుమలతగౌడ్ అధ్యక్షురాలిగా, అంతటి సదానందం ప్రధాన కార్యదర్శిగా, గంగాపురం సాయి శశాంక్ గౌడ్ కోశాధికారిగా, బొడిగె విజయ్‌కుమార్ గౌడ్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షురాలుగా సముద్రాల మమతగౌడ్, అనంతుల నర్సింహ్మాగౌడ్, ప్రచార కార్యదర్శిగా కోయగూర హేమలతగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బూరుగు గోపికృష్ణగౌడ్, గోపగోని అశోక్ గౌడ్ ఎన్నికయ్యారు.

# కోదాడలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**గైనకాలజిస్ట్ గైరహాజరిపై ఆగ్రహం**
**మైనారిటీ గురుకుల. ప్రభుత్వ ఉన్నత పాఠశాల తనిఖీ**
**. బాలికల టాయిలెట్లకు ఏడు లక్షల మంజూరు.**

*.. కోదాడ, జులై 17, ప్రభాతవార్త:*

పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల, మైనార్టీ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ప్రభుత్వ దావకానాను సందర్శించి ప్రసూతి వైద్యురాలు విధుల గైరహాజరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. తాను ఎప్పుడు తనిఖీకి వచ్చినా వైద్యురాలు విధులలో కనిపించటం లేదని, ఈ అంశంపై నివేదిక సమర్పించాలని దవకాన సూపరింటెండెంట్ డాక్టర్ దశరథకు ఆదేశాలు జారీ చేశారు. ఆ తర్వాత ఔషధాల స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు . పేషెంట్లకు మందులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయని డ్యూటీ డాక్టర్ను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వైద్య సేవలు అందిస్తున్నారా లేదా అని ప్రసవం అయిన శిరీష అనే మహిళను అడిగారు. పుట్టిన బాబుకు వ్యాక్సిన్ వేశారా అని ప్రశ్నించారు. దీంతోపాటు సిటీ స్కాన్ రూమును పరిశీలించారు. కొత్త బ్లాక్ లో జరుగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. లేఅవుట్ ను పరిశీలించి వారానికి ఒకసారి జరుగుతున్న



పనుల నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విధుల పట్ల నిరక్ష ్యంగా వహిస్తేచర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ. డి సి ఎస్ హెచ్ వెంకటేశ్వర్లు వైద్యులు ఉన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాల ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న ఎంపీసీ విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లాంటిదని, నిర్దిష్టమైన లక్ష్యాలతో కష్టపడి చదవాలని సూచించారు.. ఈ సందర్భంగా 35 నిమిషాల పాటు విద్య పట్ల ప్రేరణ, ఆసక్తి కలిగేలా పలు మెళుకువలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠనా నైపుణ్యాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేసి విద్యా సంవత్సరంలో నిర్వహించే యాక్షన్ ప్లాన్ను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కంప్యూటర్ ల్యాబ్ పనుల పురోగతిని, గదుల నిర్మాణాన్ని పరిశీలించారు, దీంతోపాటు బాలికల టాయిలెట్లకు ఏడు లక్షల రూపాయల నిధులను మంజూరు చేసి



వాటి నిర్మాణానికి ఆదేశించారు. అలాగే బాలుర టాయిలెట్ల నిర్మాణానికి, పాఠశాలలో అసంపూర్తిగా నిర్మించిన తరగతి గదుల ను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడానికి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణలోని తోటను పరిశీలించి మొక్కలను పెంచాలని అందుకు మున్సిపల్ శాఖ సహకారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ సలీం షరీఫ్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పట్టణంలోనిచంద్రకళ ఎరువుల దుకాణంతో పాటు పలు దుకాణాలను ఆయన తనిఖీ చేశారు . అక్కడ ఉన్న యూరియా, డిఏపి ఇతర స్టాకును పరిశీలించారు. యూరియా డిఏపీలను రైతులకు ఎంతకు అమ్ముతున్నారో దుకాణ యజమాని పూర్ణచంద్రరావుని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అలాగే రైతులకు అందిస్తున్న బిల్బుక్కును, రసీదులను పరిశీలించారు. ఎక్కువగా ఇక్కడ అమ్ముతున్న విత్తనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, సకాలంలో ఎరువులను అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారి ఎప్పటికప్పుడు నిల్వలను పరిశీలించి రైతులకు ఎలాంటి లోటు లేకుండా చూడాలన్నారు.




## సమస్యల పరిష్కారం పి ఆర్ టి యు తోనే సాధ్యం



*నడిగూడెం, జూలై 17, ప్రభాతవార్త:*

202526 సంవత్సరానికి గాను పి ఆర్ టి యు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నడిగూడెం మండలం కేంద్రంలోని లోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం పి ఆర్ టి యు నడిగూడెంమండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోతు నాగేశ్వరరావు వీసాల కోటయ్య ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పిఆర్టియు అధ్యక్షులు తంగేళ్ళ జితేందర్ రెడ్డి జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ పాల్గొని వారు ప్రసంగించారు రాష్టం లోని ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిస్కారం పి ఆర్ టి యు తోనే సాధ్యం అని హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సామినేని శ్రీనివాసరావు, గోదేసి దయాకర్ మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఒరుగంటి రవి స్థానిక మండల విద్యాధికారి బి ఉపేంద్ర రావు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ సీనియర్ నాయకులు కొల్లు నాగేశ్వరరావు మఠంపల్లి మండల అధ్యక్షులు కందరబోయిన లింగారావు జిల్లా రాష్ట్ర బాధ్యులు మండల నాయకులు, సాదు బ్రహ్మానందం పోలూరి శ్రీనివాస్ రెడ్డి , బత్తిని గోపి కాసాని నాగేశ్వరావు షేక్ పీర్ సాహెబ్ ఎరగాని వెంకన్న ,రణబోతు నర్సిరెడ్డి , కాంపెల్లి గోపిరెడ్డి , చైతన్య గారు,మిరాజుద్దీన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన నాయకులు

*నడిగూడెం, జూలై 17, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు తిప్పిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి సంతాప సభ రామాపురంలో గురువారం జరిగింది. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి , ఉపాధ్యక్షులు రామా రావు, గ్రామ శాఖ అధ్యక్షులు రామిరెడ్డి, ఈదా శ్రీనివాస్ రెడ్డి, గంధం వెంకటేశ్వర్లు ఏనుగుల వీరాంజనే యులు, మారిశెట్టి నరసింహారావు,గోవిందరెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, ఏసయ్య, గోవిందు,భారీ వెంకన్న, కుక్కడుపువెంకటేశ్వరరావు, వెంకట్రెడ్డి, కుమారులు తిప్పిరెడ్డి వెంకటరామిరెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటప్ప రెడ్డి, సైదిరెడ్డి, తదితరులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొని వెంకటేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

*నడిగూడెం, జూలై 17, ప్రభాతవార్త:*

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేసి చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు కోరుతున్నారు. 2024 జనవరి 31న పదవీ కాలము ముగిసింది. అంతకుముందు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు చెల్లించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొంతమేరకు బిల్లులు చెల్లించారు. 10 లక్షల రూపాయలు వరకు పెండింగ్ బిల్లులు చెల్లించారు. అయినప్పటికీ ఇంకా బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. నేడు హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా చేసేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ త్వరలో రానున్న నేపథ్యంలో పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆ తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కోరుతున్నారు. నేడు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## మూడు మాసాలుగా అందని బిల్లులు

*నడిగూడెం, జూలై 17, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథక నిర్వహణ ఏజెన్సీలకు మూడు మాసాలుగా బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. కూరగాయలు, నిత్యవసర వస్తువుల తోపాటు కోడిగుడ్డు ధరలు కూడా విపరీతంగా పెరగడంతో భోజన పథక నిర్వహణ ఇబ్బందిగా మారింది. నెలవారీగా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 874 పాఠశాల లు ఉండగా 40,447 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 1437 మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీలు ఉన్నాయి. మార్చి , ఏప్రిల్, జూన్ నెలల బిల్లులు రావాల్సి ఉంది. మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందజేస్తున్నారు. కోడిగుడ్డు ధరలు కూడా పెరగడంతో తమకు నష్టం జరుగుతుందని భోజన పథకాన్ని నిర్వహించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భోజన పథక ఏజెన్సీల మహిళలకు గౌరవ వేతనము నెలకు 3000 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అందడం లేదని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వము వెయ్యి రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వము 2000 రూపాయలు మొత్తంగా 3000 రూపాయలు నెలవారీగా గౌరవ వేతనము చెల్లించాలి. ఒకవైపు బిల్లులు రాక మరోవైపు గౌరవ వేతనం ఇవ్వకపోవడంతో అప్పులు తెచ్చి మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. వెంటనే బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలని ఏజెన్సీల మహిళలు కోరుతున్నారు.

## పిఆర్ టియు సభ్యత్వ నమోదు

*మునగాల జులై 17 ప్రభాతవార్త*

పిఆర్ టియు మునగాల మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిల్లా తంగేళ్ల జితేందర్ రెడ్డి, తీగల నరేష్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలైనా పెండింగ్ డిఏ, జిపిఎఫ్ బిల్లులను త్వరితగతిన ఇప్పించడం, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడం, మోడల్ స్కూల్ ,కేజీబీవీ సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలుపరిష్కారం కోరనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పప్పుల వీరబాబు,ఒరుగంటి .రవి,మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి సైదయ్య గౌడ్, కొల్లు వెంకటేశ్వరరావు , గోదేశి దయాకర్ , పందిరి బ్రహ్మారెడ్డి, రాము, రవీందర్ అల్లాబక్ష్ , గోపి రెడ్డి, తరువా పాఠశాల ప్రత్యేక అధికారి సునీత రాణి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కావద్దు



*మునగాల జులై 17 ప్రభాతవార్త*

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా తమ చదువును కొనసాగించాలని వ్యక్తిత్వ వికాస నిపుణురాలు యాద. స్వాతి అన్నారు.గురువారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల దశలో ప్రతి విద్యార్థి ఇంటిపై ధ్యాస వదిలి చదువుపై ఇష్టంతో కష్టపడి చదవాలని అన్నారు. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని, జీవితంలో ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. అప్పుడు విజయం విద్యార్థి సొంతం అవుతుందని ఆమె తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో తమ ఇంటి వద్ద టీవీలు సెల్ ఫోన్లు సోషల్ మీడియాకు దూరంగా ఉండాల ని వాటి ప్రభావంతో విద్యార్థులు అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటూ తమ ఆరోగ్యాలను తమ చదువులను ఆగం చేసుకుంటూ ఆత్మహత్యల చేసుకునేందుకు కూడా వెనకాడటం లేదని ఇలాంటి దుస్థితి లేకుండా పాఠశాల దశలోనే అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పిడతల. వెంకటేశ్వర్లుకస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి సునీతా రాణి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# 23,24 న బీబీనగర్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు

బీబీనగర్, జూలై 17 ప్రభాతవార్త



ఈనెల 23, 24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు తెలిపారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయకుండా దాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పత్రికలలో ప్రధానంగా వచ్చిన వార్త ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను రెండుసార్లు ఫోటో తీసి ఆన్లైన్లో పంపితేనే కూలీలకు డబ్బులు ఇస్తామని చెప్పడం చాలా దారుణమని అన్నారు. అనేక ప్రాంతాలలో సిగ్నల్ రాక ఇబ్బందులు ఉన్నాయని మరి అలాంటి పరిస్థితులలో కూలీల పరిస్థితి ఏమి కావాలని ప్రశ్నించారు. చట్టంలో ఉన్న ప్రకారం పని చేసిన వారికి వారం వారం డబ్బులు ఇవ్వాలని ఎలాంటి ఆంక్షలు ఉండకూడదని చెప్తుంటే మోడీ మాత్రం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ చట్టానికి కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీకి తూట్లు పొడుస్తున్నాడని విమర్శించారు. ఉపాధి రక్షణ కోసం తీసుకోబోయే కార్యక్రమం గురించి సమావేశంలో చర్చించబోతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 71 కేంద్రాల్లో ఇల్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని లక్ష మందికి పైగా జీవిస్తున్నారని వారందరికీ ఇంటి స్థలం పట్టాయి ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం గుర్తించిన మిగులు భూములు లక్షకు పైగా ఎకరాలు ఉన్నాయని వాటన్నింటినీ భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత చట్టాన్ని అమలు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపర్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను అందించాలని సూచించారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేసి రోజు కూలి 800కు పైగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ఉపాధి హామీ, ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ మిగులు భూములు, ప్రజా పంపిణీ వ్యవస్థ గురించి చర్చించి ఉద్యమాలను రూపొందిస్తామని తెలియజేశారు. ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పాల్గొంటున్నారని తెలియజేశారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.




## సమస్యలపై పి ఆర్ టి యు రాజీలేని పోరాటం చేస్తుంది

రామన్నపేట, జూలై 17 ప్రభాతవా

ఉపాధ్యాయ సమస్యలపై పిఆర్టియు రాజీలేని పోరాటం చేస్తుందని పిఆర్టియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ భీమిడి ఉపేందర్ జీ అన్నారు. రామన్నపేట పట్టణంలోని సంజీవయ్య నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో టిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ప్రారంభించి వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను త్వరగా ప్రభుత్వం అందించే విధంగా కృషి చేయడంతో పాటు, సిపిఎస్ రద్దు, హెల్త్ స్కీమ్ అందుబాటులోకి తీసుకురావడానికి శాశ్వత ప్రయత్నిస్తున్నామన్నారు. బదిలీలతో కూడిన ప్రమోషన్లు ఇప్పించే ప్రయత్నంలో ఉన్నట్లు, గత మాదిరిగా కాకుండా బీఈడీ అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పోస్టుకు అర్హులుగా ఉండేటట్టు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. పండిట్, పీఈటీల ఖాళీలను అర్హులైన ఎస్జీటీలతో నింపాలని వీరు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగాచారి, అబ్దుల్ రహీం ,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ చుక్కార విజయకుమార్. మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిరంజన్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్వాల్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు పెద్దబోయిన మణి, మనోహర్, భాస్కరాచారి ,సతీష్ కుమార్ ,అబ్దుల్ ఖయ్యూం ,కృష్ణ, రఘురాంరెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

భువనగిరి రూరల్ జూలై 17 ప్రభాతవార్త :




స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని అన్నారు.పట్టణ కేంద్రంలోని సితార ఫంక్షన్ హల్ లొ గురువారం వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, యువజన కాంగ్రెస్ కార్యకర్తలే పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. మహిళా సదస్సులు నిర్వహించాలని, వైట్ టీ షర్ట్ క్యాంపెనింగ్, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచార కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. బూత్ స్థాయి సభ్యుల నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేయాలని అన్నారు. క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్, జిల్లా అధ్యక్షుడు మంగా ప్రవీణ్, జిల్లా ఇన్చార్జులు చంద్రిక, యశ్వంత్, పుట్ట గిరీష్, గూడూరు నిఖిల్ రెడ్డి, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షుల మంగా కిరణ్, జిల్లా ఉప అధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు ఏడుమేకల మహేష్,దయ్యాల శ్రీశైలం, మాచర్ల వినయ్,బూరన్,అసెంబ్లీ ఉప అధ్యక్షులు చేకూరి బాలకృష్ణ, లకావత్ సురేష్,వొరిచర్ల బాలు,సందీప్,ప్రధాన కార్యదర్శులు కొంతం నవీన్,పుట్ట శివ ఉడుత కార్తీక్,రుద్ర చందు,గణేష్ రెడ్డి బత్తిని నగేష్,బుగ్గ ఉదయ్,మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, కొలను నిఖిల్ రెడ్డి, మైసోళ్ల ప్రవీణ్,గ్యార సందీప్ తదితరులు పాల్గొన్నారు,

## ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలి

రామన్నపేట, జూలై 17 ప్రభాతవార్త



ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారి భీమ్ సింగ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను వారు సందర్శించి విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల సంఖ్య పెంచాలని, అధ్యాపకులకు, విద్యార్థులకు ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జార్జ్ ప్రిన్సిపాల్ ప్రసూనాదేవి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

రామన్నపేట, జూలై 17 ప్రభాతవార్త

మండలంలో గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశం గురువారం ఆనగంటి నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి జల్లెల పెంటయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల గ్రామాల్లో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ,వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధ్యయనం చేసి వారికి అండగా పోరాటం చేయాలని అన్నారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి ప్రజలను ఓటు సరుకుగా మార్చుకొని గద్దెనెక్కి ప్రభుత్వాలు ప్రజల్ని మోసగిస్తున్నాయని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ల నరసింహా చారి, కందుల హనుమంతు, కల్లూరి




నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, మూషం నరహరి, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, గ్రామాల శాఖా కార్యదర్శులు కొమ్ము అంజమ్మ,జోగుల ధనలక్ష్మి, గంటెపాక శివకుమార్, కునూరు మల్లేశం,గోగు లింగస్వామి, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు, పావిరాల మత్స్యగిరి,గంగాదేవి మల్లేష్, దోమలపల్లి నరసింహ, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, కంబాలపల్లి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సు కల్పించాలని ధర్నా

భువనగిరి రూరల్ జూలై 17 ప్రభాతవార్త

:తెలంగాణలో విద్యార్థులు ప్రభుత్వ బడిబాట పట్టాలంటే ఉచిత బస్సులను కేటాయించాలని పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో గురువారం బిసి,ఎస్సి,ఎస్టి రైట్స్, రాజ్యాధికార సాధన జెఏసి, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 22 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరిలో 90 శాతం మంది విద్యార్థులు తాము చదువుతున్న పాఠశాలకు దూర ప్రాంతాలలో నివాసం ఉన్నవారే అని 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులను తీసువెళ్లాలని అన్నారు. దీని ద్వారా చదువుపై మరింత శ్రద్ధ పెట్టడం వల్ల ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ఈ విషయంపై ఆర్ ఎం, కలెక్టర్లకు ఎన్ని వినతులు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే అధికారులు పట్టించుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నల్ల నరేందర్ మహరాజ్, బిసి,ఎస్సి,ఎస్టి రైట్స్, రాజ్యాధికార సాధన జెఏసి నాయకులు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అశోక్ యాదవ్, లింగస్వామి, వెంకటేష్, శ్రీకాంత్, అశోక్, నరేందర్, నరేష్, సంజీవ, నగేష్, ఉపేందర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదిక

ఆత్మకూరు(ఎం), జూలై 17 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 15వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రైసైడింగ్ అధికారిగా జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి జి సురేష్ హాజరయ్యారు. మండలంలోని 23 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు. 20242025 సంవత్సరం వరకు రూ.04 కోట్ల 32 లక్షల ఖర్చుతో వివిధ రకాల పనులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వివిధ బృందాలతో ఈ నెల వరకు డీఆర్పీలు, ఎస్ఆర్పీలు, వీఎస్లు గ్రామాల్లో పనులను తనిఖీ చేశారు. పనుల్లో రూ.15004 రూపాయల అవకతవకలను వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి ఎం.ఉపేందర్ రెడ్డి, ఎంపీడీఓ రాములు నాయక్, విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, ఎస్ఆర్పి నర్సయ్య, ఏపీఓ రమేష్, ఈసీ శ్రీనివాస్ పి ఏ ఎస్, పిఎస్ఎస్, ఎఫ్ఏఎస్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యుత్ పరికరాలు వినియోగించాలి



నర్మెట, జూలై 17 ప్రభాతవార్త :

రైతులు తమ వ్యవసాయ బావులవద్ద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్లల్లో నాణ్యమైన విద్యుత్ పరికరాలను వినియోగించే ప్రమాదాలను అరికట్టాలని డిఈ లక్ష్మీనారాయణ కోరారు. హనుమంతపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సరఫరాలో సమస్యల పరిష్కారం కోసం గురువారం అదనపు పీటీఆర్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో ట్రాన్స్ఫార్మర్ వద్ద పనిచేయరాదని, సమస్యలు తలెత్తినప్పుడు సిబ్బందికి దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏడీఈ అనిల్ కుమార్, ఏఈ సుధాకర్, టిఆర్ఈ ఏఈ కుమార్, సీనియర్ లైన్‌ఇన్స్పెక్టర్ రాజయ్య, లైన్ ఇన్స్పెక్టర్ బాలు, లైన్మెన్లు రాజేందర్, హేమంత్, శ్రీకాంత్, కిషన్, కాంట్రాక్టర్ ఎబిలైజర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు అందచేత



చిల్పూర్, జూలై 17 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో ని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్, హైదరాబాద్ హైకోర్టు అడ్వకేట్ విష్ణు ఐఏఎస్ అకాడెమీ డైరెక్టర్ పొగాకుల విష్ణు వర్ధన్‌గౌడ్ గురువారం విద్యార్థులకు క్రీడా దుస్తులు, స్కూల్ బ్యాగులు, గొడుగులు పంపిణీ చేశారు. పాఠశాలకు మూడు కంప్యూటర్ లు అందచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల ఎంఈవో సంపత్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామ పెద్దలు కరుణాకర్ రెడ్డి, పూలబోయిన నరేష్, మోతే ఉపేందర్, చిరంజీవి,పిట్టల రాకేష్ విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## టీజీవీబీ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి



బచ్చన్నపేట, జూలై 17 ప్రభాతవార్త :

ప్రజలు బ్యాంకు సేవలపై అవగాహన కలిగి ఉండాలని గ్రామీణ ప్రాంతంలో బ్యాంకు సేవలు విస్తరించాలని వీఎస్ఆర్ నగర్ లోనే బ్యాంకు సేవలు అందిస్తున్నామని టిజీవీబీ బచ్చన్నపేట మేనేజర్ గురుప్రీత్ సింగ్ సూచించారు. గురువారం విఎస్ఆర్ నగర్ గ్రామంలో బ్యాంకు మిత్ర కోనేటి వాణిశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులకు బ్యాంకు సేవలు చేరువ చేయడానికి గ్రామంలో బ్యాంకు మిత్రను ఏర్పాటు చేశామన్నారు. బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. బీమా సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోనే డబ్బులు జమ, డ్రా, రుణాలు చెల్లించే అవకాశం కల్పించామన్నారు. గ్రామస్తులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి స్వామి,గ్రామస్తులు సత్యనారాయణ మోతే రాజు నాగరాజు నరేశ్, లలిత మోనిక స్వర్ణ అక్షిత , లక్ష్మీ, మహిళా సంఘాల పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం మండల మహిళా అధ్యక్షురాలిగా యాదమ్మ

నాంపల్లి,17జూలై,ప్రభాతవార్త:



బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా నాంపల్లి మండలానికి చెందిన బిరుదోజు యాదమ్మ(ఉష)ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాదమ్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందారం గణేష్‌చారి, విక్రం, శ్యాంకురుమ, సిద్ధాంతం శ్యామల ,నాగరాజు, రాజేందర్, సుజాత, సంధ్య, మంజుల, శేఖరాచారి, శారద, మరమ్మ, పుష్ప, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం ఎంపీడీవో గా మల్సూర్

నడిగూడెం, జూలై 17, ప్రభాతవార్త:



నడిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎల్. మల్సూర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆత్మకూర్ ఎస్ ఎంపీడీవో గా పని చేస్తున్న సమయంలో లోక్సభ ఎన్నికల బదిలీలలో భాగంగా సంగారెడ్డి జిల్లాకు ఆయన బదిలీ అయ్యారు. సూర్యాపేట జిల్లాకు కేటాయించి నడిగూడెం ఎంపీడీవో గా పోస్టింగ్ ఇచ్చారు. అందర్నీ కలుపుకుపోతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్సూర్ అన్నారు.

## ఇష్టంగా చదవాలి, బంగారు భవిష్యత్‌ను పొందాలి



మేళ్లచెరువు జూలై 17 ప్రభాతవార్త

స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలలో గురువారం జరిగిన వ్యక్తిత్వ వికాసం, వృత్తి మార్గదర్శనం పట్ల జరిగిన అవగాహన సదస్సులో మండల విద్యాధి కారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులంతా ఇష్టంగా చదవాలని, బంగారు భవిష్యత్‌ను పొందాలని కోరారు. బాలికలకు ఏకాగ్రత, ధైర్యం కలిగి ఉండాలని అన్నారు. భవిష్యత్‌ను ఎలా నిర్మించుకోవాలి, లక్ష్యాల సాధనకు ఎలా కృషి చేయాలి, ఫెయిల్యూర్ వచ్చినపుడు ఎలా అధిగమించాలి, స మస్యలను ఎవరితో పంచుకోవాలి, మంచి ఆలోచనను ఎలా కలిగి ఉండాలి, భావోద్వేగాలను ఎలా తట్టుకోవాలి, ఎలా బయటపడాలి అనే ముఖ్య అంశాల పై, విషయాలపై శిక్షకులు పవన్, ఉదయశ్రీలు సుదీర్ఘంగా బాలికలకు వివరించారు. ఈ సదస్సులో స్పెషల్ ఆఫీసర్ హరిత, మల్లీశ్వరి, విజయ, ఉష, లక్ష్మి రాజ్యం, సైదమ్మ, సుజాత, వసంతతో పాటు ఉపాధ్యాయులు, బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తూము రంగమ్మ కు నివాళులర్పించిన సండ్ర



తల్లాడ, జులై 17, ప్రభాతవార్త

గంగదేవిపాడు సొసైటి అధ్యక్షులు తూము భద్రయ్య, నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు ల మాతృమూర్తి తూము రంగమ్మ మొదటి సంవత్సరికం సందర్భంగా గురువారం వారి గృహంనందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని రంగమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, నూతనకల్ మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, చిట్టా నాగేశ్వరరావు, అడపా వెంకటన్న, అత్తులూరి శ్రీనివాసరావు, తమ్మినేని పాపారావు, ముఖ్య నాయకులు తదితరులున్నారు.




## పెరుగుతున్న కూరగాయల ధరలు... పేద మధ్యతరగతిపై ప్రభావం

చండూరు,17జూలై,ప్రభాతవార్త:

గత కొన్ని రోజులుగా మార్కెట్‌లో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి పేద మధ్య తరగతివారు కొనలేని స్థితికి చేరుకుంది. చండూరు రూరల్ ప్రాంతంలో కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుకున్నాయి. ప్రతిరోజు వాడే టమాట, కరివేపాకు, మిరప, బంగాళా దుంపలు, మునగ వంటివి కొనాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి వస్తుంది. సాధారణంగా రూ.10నుండి రూ.30 మధ్య ఉండే కూరగాయల ధరలు ప్రస్తుతంరూ.80 వరకు పెరగడం, ముఖ్యంగా టమాటా రూ.100కు చేరువ అవుతుండటం వినియోగదారలను తీవ్ర ఆంధోళకు గురిచేస్తుంది. సరైన వర్షాలు పడకపోవడం సాగు చేసిన కూరగాయల దిగుబడి తక్కువగా ఉండటంతో మార్కెట్‌లో సరఫరా తగ్గింది. దీంతో ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ పరిస్థితులు పేద మధ్యతరగతి ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. పెరిగిన నిత్యావసరాల ధరలకుతోడుగా కూరగాయల ధరలుసైతం మండిపోవడంతో మండలంలో అన్నిగ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు పోషకాహారం అందించాలన్న తాపత్రయంతో మార్కెట్‌కు వెళితే రేట్లుచూపి భయపడుతున్నామని స్థానిక పౌరుడు ఆవేధన వ్యక్తం చేశారు. స్కూళ్లకు వెళ్లే పిల్లలకు కూరగాయలతో భోజనం పెట్టలేని పరిస్థితి ఏర్పడిందని, పచ్చళ్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుందని అన్నారు. స్థానిక రైతులు మాత్రం వర్షాభావం కారణంగా సాగుచేయడం కష్టంగా మారిందని, పెట్టుబడి పెరిగిందని చెబుతున్నారు. దీంతో తక్కువ మొత్తంలో కూరగాయల సాగు చేయడంతో సరఫరాలో కొరత ఏర్పడిందని, ఇది ధరల పెరుగుదలకు దారితీసిందంటున్నారు. ప్రభుత్వం ధరల పెరుగుదలపై దృష్టి పెట్టి మార్కెట్‌లో ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాబోయే రోజుల్లో వర్షాలు కురిస్తే పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందనే ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## రాములు పార్థీవదేహానికి నివాళులర్పించిన నాయకులు



చండూరు రూరల్,17జూలై,ప్రభాతవార్త:

మండలంలోగల తుమ్మలపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు కాశిమల్ల రాములు అనారోగ్య కారణాలతో మరణించగా, బిజెపి నాయకులు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మండల, పట్టణ బిజెపి నాయకుల సహకారంతో 40,116 రూపాయలు ఆర్థిక సహాయాన్ని మండలపార్టీ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు దహన సంస్కారాల నిమిత్తం రాములు భార్యకు అందజేశారు. కుటుంబసభ్యులకు పార్టీ అండగాఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, మాజీ సర్పంచ్ బొబ్బల మురళి మనోహర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చిలుకూరి అశోక్, రావిరాల శ్రీను, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, మాదగోని నాగార్జున, భూతరాజు శ్రీహరి, పట్టణ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్, మండల కార్యదర్శి దాసరి శంకర్, బూత్ అధ్యక్షుడు పుల్కరం నాగరాజు, ఎత్తపు పరమాత్మరావు, జక్కలి నాగరాజు, జెర్రిపోతుల రాజు, తదితరులు ఉన్నారు.

## మండలంలో ఆరోగ్య శిబిరాలు

తల్లాడ, జులై 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్న మనోహర్ ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య శిబిరాలు నిర్వహిచారు. వర్షాకాలంలో నీటి నిల్వల వల్ల దోమలు వృద్ధి చెంది, జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా, ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ శ్రీకాంత్, గోపి, మహేష్, నిష్మ, విజయ్, పుల్లయ్య, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్. ప్రభాతవార్త .జూలై 17*

గురువారం నాడు నకిరేకల్ మండలంలోని చందుపట్ల, మార్రూర్, మంగళపల్లి, నర్సింహపురం గ్రామంలో మంజ్యూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :తెలంగాణ లో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన త్వరత ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతాం..గడిసిన 10 సంవత్సరాలో పేద వారికి ఇండ్లు ఇవ్వలేదు..ప్రజా ప్రభుత్వం ఎర్పడిన తర్వాత నకిరేకల్ నియోజకవర్గ కి 3500 ఇండ్లలను మంజూరు చేశారు..మేము శంకుస్థాపన చేస్తున్న కార్యక్రమంలో లబ్దిదారుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు..విడుతాల వారిగా ప్రతి పేదవారికి ఇండ్లు కేటాయిస్తాం..తెలంగాణ ప్రజా పాలన వచ్చిన తర్వాత సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణ, 200 యునిట్ కరెంట్ ఇస్తున్నాం..అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం..గడిచిన ప్రభుత్వంలో 8 లక్షల కోట్లు అప్పు చేశారు..జగదీష్ రెడ్డి కి మైండ్ బ్లాక్ అయింది.. కుంగిపోయన కాల్లేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడడం లేదు.. చేపల పులుసు తిన్ని జాల దోపిడీ చేసింది మీరే కాదా..తెలంగాణ ను మీరు దోసుకున్నారు.. ఈ జిల్లాలో నువ్వు కట్టిన ప్రాజెక్టు లు ఎన్ని., ఖ్ఖు కాలువలు తవ్వింది కాంగ్రెస్ పార్టీ నే.. వరద నీరు వస్తే అది కాల్లేశ్వరం నీరు అంటావు.. నల్గొండ క్లాక్ టవర్ సెంటర్ కి రా., ఈ జిల్లాలో సాగు నీరు ఎన్ని ఎకరాలకు అందించావో..



శీలితీది, డిండి, శివనాగూడెం, పిల్లాయిపల్లి, ధర్మరెడ్డి, అయిటిపాముల లిఫ్ట్ ను పూర్తి చేశావా.. మా కాంగ్రెస్ ప్రభుత్వంలో నాగర్జున సాగర్, శ్రీశైలం.,మూసి ప్రాజెక్టు నిర్మాణం చేశాం. 3 ఎకరాల భూమి ఇవ్వలేదు ,డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదు , విద్య. వైద్య ను నాశనం చేశారు.. 3 సార్లు గెలిచినది తక్కువ మైజారిటి తోనే జగదీష్ రెడ్డి.. భార్య భర్త ల ఫోన్ లు కూడ రహస్యంగా విన్నది బిఆర్ఎస్ పార్టీ.. ఇంట్లో గెలవని అమ్మ రచ్చగెలిచినట్టు ఉంది నీ పద్దతి..ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల .మాధవరెడ్డి నకిరేకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏసు పాదం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నాల రాఘవరెడ్డి మాజీ ఎంపీటీసీ కరుణాకర్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే పేదోడి సొంతింటి కల సాధ్యం

## ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన





**కట్టంగూర్, జూలై 17, ప్రభాతవార్త,** మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల..కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యం అని అన్నారు. గురువారం కట్టంగూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లి, ఎరసానిగూడెం, పామనగుండ్ల, ఇస్మాయిల్ పల్లి, పిట్టంపల్లి, భాస్కరభావి గ్రామంలో మంజ్యూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గం కి 3500 ఇండ్లలను మంజూరు చేశారని, తెలంగాణలో ప్రతి పేద వారికి ఇండ్లలను ఇస్తున్నామని తెలిపారు. గడిసిన 10 సంవత్సరాలో కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ ఇండ్లను ఇవ్వలేదని, నకిరేకల్ నియోజకవర్గంలో మరోక 3500 ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద వారి సంక్షేమ కోసం ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజలకు సన్న బియ్యం, 200 యునిట్ కరెంట్ ఇస్తున్నామని, 500 ఉచితంగా గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చినామని, తెలంగాణ ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి రక్షణ కవచం లాగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకర బోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు పరమేష్ గౌడ్, బండారు కృష్ణ, మాజీ సర్పంచులు గద్దపాటి దానయ్య, తేలు సత్తయ్య మాజీ ఎంపీటీసీలు గట్టిగార్ల సత్తయ్య, చింత వెంకటనర్సు, అయితగోని నరసింహగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్ కుమార్, సోమగాని రామకృష్ణ గౌడ్, పోగుల చంద్రయ్య గౌడ్, బుచ్చాల వెంకన్న గౌడ్, ఐతగోని సైదులు గౌడ్, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాడ లేని వరుణుడు

## వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతన్నలు...!!

**ప్రభాత వార్త కేతేపల్లి జూలై 17**



నల్గొండ జిల్లా కేతేపల్లి మండల పరిధి లోని వర్షాలు కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తూ రైతులు భూమిని దుక్కి దున్ని సన్న దనం చేశారు, అందులో భాగంగా జూన్ నెలలో వేరు శనగ, కంది, ఉల్లి, వరి నారులు, కూరగాయల మొక్కలు,కొర్ర సజ్జా పత్తి ఆముదాల సాగు చేశారు, సాగుచేసిన అనంతరం కొన్ని రోజులుగా చినుకు జాడ కనపడక పోవడంతో వేసిన పంటలు వాడిపోవడంతో రైతులు నష్టపోతున్నారు, ఎండలు కూడా పెరగడంతో మొలిచిన మొలకలు, పత్తి గింజలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు, ఒక ఎకరానికి 10000 నుండి 20వేల రూపాయలు వరకు ప్రస్తుతం పెట్టుబడి పెట్టమని రైతులు వాపోతున్నారు ఇంకో పది రోజులు వర్షం రాకపోతే పంటలు ఎండి పోతాయని, కావున వ్యవసాయ అధికారులు పొలాలను పత్తి గింజలను సందర్శించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరుచున్నారు,

# గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా గోరింటాకు ఉత్సవాలు

**చిట్యాల, జులై 17, ప్రభాతవార్త** పట్టణ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గురువారం గోరింటాకు ఉత్స వాలను ఘనంగా ని ర్వ హిం చా రు. ఉపాధ్యాయులు గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు తెలియ జేస్తూ ఆషాడ మాసంలో మాసం లో గోరింటాకు పెట్టుకోవడం వల్ల వర్షాకాలంలో వచ్చే అనారోగ్యాలు గోరింటాకు ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చునీ తెలిపారు. ఆయుర్వేద శాస్త్రంలో గోరింటాకు ఎంతో విశిష్టత ఉందని, దీనివల్ల మానవ శరీరంలో ఉన్నటు వంటి వేడిని, అనారోగ్య సమస్యలను మరియు రక్తప్రసరణ వంటి వాటిని గోరింటాకు ఉపయోగ పడుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

*కట్టంగూర్, జూలై 17, ప్రభాతవార్త,*



వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రముత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ నర్సింగరావు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో గురువారం సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించారు. మండల విద్యాధికారి అంబటి అంజయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి నర్సింగ్ రావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్షాకాలం వర్షపు నీరు ద్వారా దోమల వ్యాప్తి అధికంగా ఉంటుందని తద్వారా చికెన్ గునియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఈ వ్యాధులను అరికట్టవచ్చని వర్షపు నీరు నిలువకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఏమ్ గోశిక వరలక్ష్మి ్మ, ఆశ వర్కర్లు చౌగోని ధనలక్ష్మి ్మ, అంతటి పద్మావతి, పొడిచేటి సునీత, శైలజ, చెరుకు జానకి ఉపాధ్యాయులు కొంక ఆంథోనీ, ఏం.ఏ. గఫూర్, పంతంగి విఠల్, బి.నీరజ ఇతర ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గాజా విద్యాభివృద్ధికి తోడ్పాటు

*చిట్యాల, జులై 17, ప్రభాతవార్త*



హైదరాబాద్‌కు చెందిన గాజా ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గ్రామీణ విద్య అభివృద్ధికి తన వంతు పాత్రను నిర్వర్తిస్తోంది. చిట్యాల పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన డెస్క్ బెంచీలు, స్కూల్ బ్యాగులు, జామెట్రీ బాక్స్‌లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ వి జనార్ధన్ పాల్గొని విద్యార్థులకు ఈ సామగ్రినీ అందించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి గాజా సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. చిట్యాల జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కోణం శ్రీనివాస్ సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, ఉపాధ్యాయులు ఎ. పద్మజ, కంచరకుంట్ల సుధాకరరెడ్డి, బాదం బిక్షపతి, సైదులు, మంజుల, శంకర్, సాదిక్‌లతో పాటు గాజా సంస్థ ప్రతినిధులు ఎన్. సాంబమూర్తి, జి. అప్పలకొండ పాల్గొన్నారు.

# ఇకపై సంక్షేమ వసతి గృహాలలో ఫేస్ రికగ్నిషన్ యాప్ అమలు

**సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత అధికారులను ఉద్యోగం నుండి తొలగిస్తాం.**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక.**





**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త జూలై 17** గురువారం ఉదయాదిత్య భవన్లో అన్ని సంక్షేమ శాఖల అధికారులు కేజీబీవీల ప్రత్యేక అధికారులు రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ ను మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఇక పై జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో ఫేస్ రికగ్నిషన్ యాప్ ను అమలు చేస్తామని, వార్డెన్లు ఫేస్ రికగ్నిషన్ యాప్ లో రానట్లయితే అలాంటి వారి జీతాన్ని నిలిపివేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత ఉద్యోగులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించేందుకు వెనకాడబోమని హెచ్చ రించారు. హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా వార్డెన్లు వారిని సొంత పిల్లలుగా చూడాలని ,ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో పేద పిల్లలే ఉంటారని, ధనవంతుల పిల్లలైన పేద పిల్లలైనా ఒకటే అనే భావనతో సంక్షేమ వసతి గృహాల అధికారుల పనిచేయాలని, వార్డెన్లు తప్పనిసరిగా జాబ్ చార్ట్ పాటించాలని ,ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఉదయం నుండి రాత్రి వరకు హాస్టల్ లో ఉండాలని, కార్య స్థానాలలో నివసించాలని, తప్పనిసరిగా మెనూ పాటించాలని, సంబంధిత రీజినల్ కోఆర్డినేటర్లు జిల్లాలో విస్తృతంగా పర్యటించి కేజీబీవీ పాఠశాలలను, కళాశాలలను తనిఖీ చేయాలని, అన్ని హాస్టళ్లు, కేజీబీవీ లలో స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని, ఇకపై హాస్టల్లల్లో ఫేస్ రికగ్నిషన్ పద్ధతిని అమలు చేయడం జరుగుతుందని, ఎవరైనా ఫేస్ రికగ్నిషన్ యాప్ లో అందుబాటులో లేకుంటే తప్పనిసరిగా వారి జీవితాన్ని నిలిపివేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలోని అన్ని హాస్టళ్లను సందర్శించి పారిశుధ్యలోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని హాస్టల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని ,ప్రతి కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూలు, హాస్టళ్లల్లో ఏఎన్ఎంలు తప్పనిసరిగా జాబ్ చార్ట్ నిర్వహించాలని, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచుకోవాలని, డ్రైనేజీ సమస్య రాకుండా సోక్ పిట్లు నిర్మించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో పర్యవేక్షణ లోపం ఉండ రాదని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్హాజరు కావద్దని, జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు అయితే సంబంధిత హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపల్ లు ,సంబంధిత రీజినల్ కోఆర్డినేటర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని ,అవసరమైతే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, శ్రీదేవి ,రమణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆయా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, డీఈవో బిక్షపతి ,ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి, తదితరులు మాట్లాడారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై జూలై 23న విద్యాసంస్థల బంద్

**పాఠశాలలు, జూనియర్ కళాశాలలు బంద్**

**వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు**




**నల్గొండ టౌన్ జూలై 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్డిఎస్ తదితర వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 23న ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు జూనియర్ కళాశాల విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయాలని నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్డిఎస్, పివైఎల్, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థి సంఘాల నాయకులు ఇందూరు సాగర్, ఖమ్మంపాటి శంకర్, ముదిగొండ మురళీకృష్ణ, పోలే పవన్, మల్లం మహేష్ పాల్గొని మాటా్లడుతూ.. విద్యారంగ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో పెనంలోంచి పోయినపడ్డ చందంగా మారిందని ఎద్దేవా చేశారు. అనేక త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్య భారంగా మారిందని పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వ బడులలో సౌకర్యాల లేమి, మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవు తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల పాఠ్య పుస్తకాలను పూర్తి స్థాయిలో అందించాలని, బట్టలు, చెప్పులు, ప్లేట్లు, గ్లాసులు, నోట్ బుక్స్ వెంటనే అందించాలని, శిథిలా వస్థకు చేరిన బిల్డింగులను తొలగించి నూతన భవనాలను నిర్మించాలని, అన్ని రకాల సౌకర్యా లను కల్పించాలని, అధ్యాపక, ఉపాధ్యాయ, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థు లకు నాణ్యమైన పౌష్టిక మైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, అనుమతి లేని ప్రైవేట్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటా యించాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నిమల్ల ఆంజనేయులు, సూర్య తేజ, పిడిఎస్యు నాయకులు ఎండి సోయల్, లోకేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, ప్రభాస్, మధు, నవ్య, ఏఐఎస్డిఎస్ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

# డి వై ఎఫ్ ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపు**



**నల్గొండ టౌన్ జూలై 17, ప్రభాతవార్త:** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి బెట్టింగ్ మరియు లోన్ యాప్ లను అరికట్టాలని జులై 24 నకరేకల్ లో ప్రారంభమై ఆగస్టు 02న మిర్యాలగూడ వరకు జరిగే సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపు నిచ్చారు. గురువారం దొడ్డి కోమరయ్య భవన్లో సైకిల్ యాత్ర సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివైఎఫ్ఐ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోనే అతిపెద్ద యువజన సంఘం ఉందన్నారు. అట్లాంటి డివైఎఫ్ఐ నేడు యువతను పట్టిపీడిస్తు బానిసలు చేస్తున్న గంజాయి డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను అరికట్టి యువతను చైతన్యం చేయడానికి సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దేశంలో యువత నేడు పలు రకాల వ్యసనాలకు బానిసలు అవుతు సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని అన్నారు. యువతలో మార్పు తీసుకురావడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు వడ్డ గాని మహేష్, కట్ట లింగస్వామి నాయకులు బి లింగరాజు, అలివేలు, ఎన్ నాగయ్య, జి మహేష్, ఎం కిరణ్, వై యాదగిరి, జి రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ వార్త

# పానగల్ (క్లస్టర్) రైతు వేదిక భవనంలో ఫార్మర్ రిజిస్ట్రీ

**ఏఈఓ అబ్దుల్ వాసి సత్తార్ వెల్లడి**



**నల్గొండ రూరల్ జూలై 17, ప్రభాతవార్త:** నల్గొండ మండలం పానగల్ (క్లస్టర్) రైతు వేదిక భవనంలో గురువారం ఫార్మర్ రిజిస్ట్రీ (ఫార్మర్ ఐడి) ని ఏఈఓ అబ్దుల్ సత్తార్ వాసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకున్న రైతులకు పిఎం కిసాన్ అమౌంట్, పంటల ఇన్సూరెన్స్ మరియు ఇతర కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అన్నిటికీ అర్హులుగా ఉంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వములకు సంబంధించిన పథకాలైన రైతు భరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్టర్ కి ఏ రకమైన సంబంధం లేదని తెలిపారు. కనుక భూమి కలిగి ఉన్న ప్రతి రైతు ఆధార్ కార్డు, ఆధార్ కార్డు లింక్ ఉన్న మొబైల్ ఫోన్, పట్టాదార్ పాస్ బుక్ తీసుకొని వచ్చి ఫార్మరి రిజిస్టర్ చేయించుకోవాలని సూచించారు.

# యువతి అదృశ్యం

*చిట్యాల రూరల్, జూలై 17, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం ఏపూర్ గ్రామ శివారులోని డీఈసీ పరిశ్రమలో పని చేస్తున్న ఓ కూలీ కుటుంబానికి చెందిన యువతి అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 13న (ఆదివారం) మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి ఎవరికీ తెలియకుండా వెళ్లిపోయిందని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కైలాస్ బన్సాల్ గత నెల రోజుల క్రితం కుటుంబంతో కలిసి ఏపూర్ గ్రామంలోని డీఈసీ పరిశ్రమలో కూలీగా చేరాడు. భార్య, పిల్లలతో కలిసి పరిశ్రమ గదుల్లోనే నివాసముంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. అతని కుమార్తె నీలు బన్సాల్ అదే పరిశ్రమలో పనిచేస్తోంది. కాగా జూలై 13న ఆదివారం సెలవు దినం కావడంతో మధ్యాహ్నం అందరూ నిద్రిస్తున్న సమయంలో నీలు ఇంటి నుంచి ఎవరికీ తెలియకుండా బయటకు వెళ్లిపోయింది. తమ కూతురు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన తండ్రి కైలాస్ బన్సాల్ చిట్యాల పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు.

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించిన ఎమ్మార్పీ ఎస్ నాయకులు



**హాలియా, ప్రభాతవార్త, జూలై 17:** నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సుప్రభాత్ హోటల్ హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ , మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమంలో గజమాల తో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా అద్యక్షుడు రేగంట సునీల్ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం (ఎమ్మార్పీఎస్ )రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్రోళ్ల భూపాల్ , అందుగుల ఆనంద్, మంగి మహేష్ , భుషపాక శాంతి కుమార్ , ఊదరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా ఎదిగి బలోపేతం అవ్వడమే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే

## 10 లక్షలు మహిళలకు ప్రమాద బీమా.

*.ఆలేరు జులై 17 ప్రభాతవార్త*

మ్తహిళలు ఆర్థికంగా ఎదిగి బలోపేతం అవ్వడమే ప్రభుత్వ లక్ష ్యమని, మహిళా సంఘాల సభ్యులకు పది లక్షల రూపాయలు ప్రమాద బీమా అందజేస్తుందని, బాకీ రుణం ప్రభుత్వం మాఫీ చేస్తుందని, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలు వేడుకలు పురస్కరించుకొని, బుధవారం పట్టణంలో నియోజకవర్గం స్థాయి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వై ఎస్. ఎన్ గార్డెన్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు పాల్గొన్నారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... ప్రభుత్వం ఏ సంక్షేమ కార్యక్రమం మొదలుపెట్టిన ముందుగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి ఆలోచన అని అందుకు ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమానికి మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక మహిళలకు అనేక రంగాలలో ముందు ఉంచామని, మహిళలకు వడ్డీ లేని రుణాలు, నియోజకవర్గంలో 50 శాతం ఐ. కే. పి సెంటర్ లు కూడా మహిళల కే ఇవ్వడం జరిగిందన్నారు. ఇవన్నీ మహిళలతోనే సాధ్యమన్నారు.ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. మహిళలకు 200 ఉచిత కరెంట్, 500 రూపాయలకే వంట గ్యాస్ ఇచ్చి మహిళలను ముందుకు




తీసుకెళ్తున్నారన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బస్సుల యాజమాన్యులుగా మహిళలను చేయబోతుందన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. కరెంటు ఉత్పత్తి అయ్యేందుకు సోలార్ పవర్ ప్లాంట్లు మహిళలకు ప్రభుత్వమే భూమి ఇచ్చి అలకేషన్ చేసి మహిళలను చేయాలని ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. మహిళా సంఘాలు బలోపేతం చేయడానికి గతంలో 18 నుంచి 20 సంవత్సరాలు ఉంటే ఈ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు 15 నుంచి 62 సంవత్సరాల వరకు సభ్యత్వం ఇస్తున్నామన్నారు. ఏమైనా ప్రమాదం జరిగితే 10 లక్షలు మహిళలకు ప్రమాద బీమా కింద ఇవ్వడం జరుగుతుంది అన్నారు .

ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కూడా మహిళల పేరు మీదనే ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అతి పేద రికం తో ఉంటే మహిళా సంఘాల ద్వారా లోన్ లు ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తున్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వెంటనే లక్ష రూపాయలు ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, తదుపరి పిల్లర్ లెవెల్,స్లాబ్ లెవెల్



పూర్తయిన తర్వాత డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. ఇల్లు త్వరగా పూర్తి చేసుకున్న వారికి గృహప్రవేశానికి నూతన వస్త్రాలు పెట్టి గొర్రె పొట్టేలు ఇస్తున్నానని అందుకు లబ్ధిదారులు త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలన్నారు. ఇంట్లో మహిళ ఆర్థికంగా పెరిగితే కుటుంబం అంతా సంతోషంగా ఉంటారన్నారు. ప్రభుత్వం ప్రతి పేద వారు కడుపు నిండా తినాలనే లక్ష ్యంతో కొత్త రేషన్ కార్డులు కూడా ఇచ్చామన్నారు.ఎమ్మెల్సీ నెల్లకంటి సత్యం మాట్లాడుతూ... ప్రభుత్వం వచ్చాక మహిళల కోసం అనేక పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష ్యంగా పెట్టుకున్నదని,సమగ్ర అభివృద్ధి జరగాలంటే ముందుగా మహిళా అభివృద్ధి జరగాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఇంత ఘనంగా నిర్వహించుకుంటున్నామంటే మహిళలకే ప్రభుత్వం అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యమిస్తుందని తదనగుణంగా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం



చేస్తుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళలు కాంట్రాక్టర్ గా మారి నిర్మాణాలు చేపట్టారన్నారు. పలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇవ్వడం నిదర్శనం అని అన్నారు. మహిళ సంఘాల కి లోన్ భీమా, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు.అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ మహిళ సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు :: 1,44,20,489/ చెక్కును స్వయం సహాయక సంఘ సభ్యురాల నామిని (కటికల కిష్టయ్య ) కు ప్రమాద బీమా రూ: 10,00,000లక్షల చెక్కును ఆలేరు నియోజకవర్గం మహిళా సభ్యులకు బ్యాంకు రుణాలు:: 51,77,26,000/ చెక్కును,మహిళా సంఘ సభ్యులకు లోన్ బీమా క్లెయిమ్స్: 11,53,008/ గల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు రేణుక, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్షులు ఫామ్ అనిత, ఉపాధ్యక్షులు రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# సభ్యుల సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి

*కోదాడ, జులై 17, ప్రభాతవార్త:*

సంఘ సభ్యుల సహకారంతోనే సంఘ అభివృద్ధికి కృషి చేస్తూ సంఘాన్ని పురోగమన దిశలో నడిపిస్తున్నామని కాపుగల్లు పిఎసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం తెలిపారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమిటీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు కాపుగల్లు,రెడ్లకుంట గ్రామాల రైతులకు,వృత్తిపనివారికి,చిరువ్యాపారులకు కావలసిన పంట ఋణాలు,దీర్ఘకాలిక ఋణాలు,స్వయం ఉపాధి ఋణాలు మొత్తము ఎనిమిది కోట్ల రుపాయలు మంజూరు చేశామన్నారు. అదే విదముగా రైతులకు అవసరమైన ఎరువులు,విత్తనములు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. కార్యవర్గ సభ్యులు సహకారంతో సంఘ అబివృద్ధి సాధ్యమైంది అన్నారు.ఈ సమావేశములో సంఘ సభ్యులు నల్లూరి రమేష్ , ముత్తవరపు వీరయ్య , గుండెబోయిన వీరబాబు , మల్లెల రోశయ్య ,



బాలెబోయిన వెంకటేశ్వర్లు , మల్లెల ఆదినారాయణ , జిల్లా వెంకటేశ్వర్లు, ఏజండ్ల సులోచన , పొలంపల్లి అచ్చమ్మ , సంఘ కార్యదర్శి జానీమియా, సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డు కార్యాలయాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్




*యాదగిరిగుట్ట, జూలై 17 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట పట్టణంలో , గురువారం వార్డు కార్యాలయాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ ..నేలికంటి సత్యంతో కలసి గురువారం ప్రారంభించారు.యాదగిరిగుట్ట పట్టణంలో మొదటి వార్డు ఆఫీసర్ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారువార్డు ఆఫీసర్ కార్యాలయం వేదికగా మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలనే లక్ష ్యంతో వార్డు కార్యాలయలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రతి మున్సిపాలిటీ వార్డులను అభివృద్ధి చేయాలని ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని ఈ వేదికగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటరు.

# అధ్వానంగా తయారైన బూరుగడ్డ మేజర్ సాగర్ నీటి కాలువ

*హుజూర్ నగర్ టౌన్, జూలై 17, ప్రభాత వార్త:*

హుజూర్ నగర్ పట్టణము లో టీచర్స్ కాలనీ గుండా బూరుగడ్డ కు వెళ్లే ముక్త్యాల మేజర్ సాగర్ కాలువ కంప చెట్లు, పిచ్చి మొక్కలు నిండిపోయి అనేక చోట్ల ఆక్రమణకు గురై ఉనికిని కోల్పోతుంది. దీంతో ఈ మేజర్ నుండి దీని పరిధిలో సాగు చేసుకునే రైతుల వ్యవసాయ సాగునీరు అందని పరి స్థితి ఏర్పడి ఇబ్బంది పడుతున్నారు. ఈ మేజర్ కాలువ ఇరుపక్కలా రహదారి పూర్తిగా ఆక్రమణకు గురై కాల్వ వెంట నడిచేందుకు దారి కూడా లేకుండా చేస్తున్నారు హుజూర్ నగర్ పట్టణం నుంచి నియోజకవర్గం లో పలు గ్రామా లు, ప్రాంతాలకు వెళ్లే



సాగునీటి మేజర్లన్నీ ఆక్రమణలకు గురి కావడం తో పాటు చాలా చోట్ల తూములు, డ్రాపులు దెబ్బతి న్నాయి. అంతే కాకుండా కాలు వ కట్టలు మొత్తం పూర్తిగా తెగి పోయి ఉండడం వల్ల సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేస్తే కాలువ నీరు పంట పొలా లకు వెళ్లకుండా



మొత్తం వృధా అయిపోయే పరిస్థితి కనపడు తుంది. అనేక చోట్ల కాలువల ఆధునీకరణ పనులు చేస్తున్న నీటిపారుదల శాఖ అధికారులు ఈ ముక్త్యాల సబ్ మేజర్ లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి కింది పొలాలకు నీరు అందేలా చూసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# ప్రజల కోసమే హెల్త్ సబ్ సెంటర్

*చింతలపాలెం (ప్రభాత వార్త) జూలై 17 :*

ప్రజల ఆరోగ్యం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం సబ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వజినేపల్లి గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణ పనులకు ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ 15 వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా మంజూరైన రూ . 20 లక్షలతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హెల్త్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఇచ్చినందుకు సాముల గురువారెడ్డి దంపతులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశంసించారు. కార్యక్రమంలో డిసి వెంకాటేశ్వరరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పరిమి రాం బ్రహ్మం, రాంరెడ్డి, చిన్నపరెడ్డి, పుల్లారెడ్డి, అంజిరెడ్డి, లాజర్, బక్కయ్య, ఏఎన్ఎం లు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. జులై17 ప్రభాతవార్త: మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ సిరికొండ నవీన్, పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ్మనరసింహ మూర్తి, బద్రి

# రిజర్వేషన్ బిల్లు షెడ్యూల్ 9లో చేర్చాలి

*మిర్యాలగూడ. జులై 17 ప్రభాతవార్త*

తెలంగాణ అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించిన విదంగా బీసీలకు విద్యా ఉద్యోగ చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి రెండు లక్షల కోట్ల బడ్జెట్ తో బీసీల ఆర్థిక అభివృద్ధికి చేతివృత్తుల వారికి చిన్న మధ్య తరహా పరిశ్రమ నెలకొల్పడానికి



కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చేగొండి మురళి. జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను అమరారపు పున్నయ్య తాళ్ల వెంకన్న,,పరికె భరత్ శీను, సత్యం, సూరయ్య నాగేశ్వరరావు. కృష్ణమూర్తి జయప్రతాప్ పాల్గొన్నారు

# సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చెయ్యాలి

*మిర్యాలగూడ. జులై 17 ప్రభాతవార్త*

వానకాలం సీజన్ ముంచికొచ్చిందని సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయకట్టు పరిధిలో రైతులు సాగునీటి కోసం ఎదురు చూస్తున్నారని. ఇప్పటికే దుక్కిలు దున్ని,నారుమల్లు వేసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. బోర్లు బావుల కింద ఇప్పటికే నార్లు వేసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలు, కాలువలు ఎండిపోయి ఉన్నాయని.నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దీని వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం ఎడమ కాలుకు నీటిని విడుదల చేసినట్లయితే ఆయకట్టు పరిధిలో రైతులు నాట్లు వేసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని. షెడ్యూలు విడుదల చేయాలని



డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు నాణ్యమైనవి అందుబాటులో ఉంచాలని సూచించారు. పంటలు సాగు చేసుకున్నందుకు అవసరమైన రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, తిరుపతి రామ్మూర్తి, అప్పారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*మిర్యాలగూడ. జులై 17 ప్రభాతవార్త:*

ప్రస్తుత వానాకాలం సీజన్ లో పరిసరాల పరిశుభ్రత లేక నీటి కాలుషితం వల్ల అంటు వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున ప్రజలు వాటి పట్ల అపరమతంగా ఉండాలని 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గోదాల జానకి రాం రెడ్డి అన్నారు. గురువారం వార్డు పరిధిలోని సంతోష్ నగర్, కృష్ణ కాలనీ, శివాజీ నగర్ ల లో చెత్త కుప్పలు గుర్తించి వాటిని తొలగించేందుకు తమ సొంత ఖర్చుతో డోజర్ సహాయంతో వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) సహకారంతో స్థానిక మున్సి పల్ కమిషనర్ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో వార్డు పరిసర పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వాటిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తానన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వ్యర్థాలు వేయకుండా చూడడంతో పాటు, వాటి వల్ల వ్యాప్తి చెందే దోమల నివారణకు సకాలంలో చర్యలు చేపట్టకుంటే దోమల వ్యాప్తి తో అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం



ఉందన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, మన వార్డు మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందుకు ప్రజలు అవగాహన కలిగి మున్సి పల్ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాథోడ్, ఉపేందర్, రమేష్ నాయక్ కాలనీవాసులు తదితరులున్నారు.

## ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పట్ల బాపూజీ నగర్ వాసుల హర్షం

*మిర్యాలగూడ: జులై 17 ప్రభాతవార్త*

లో వోల్టేజి సమస్య పరిష్కారం అయ్యేలా ఉమ్మడి బాపూజీ నగర్ పరిధిలో నూతన ట్రాన్స్ఫర్మర్లను ఏర్పాటు చేయడం పట్ల గురువారం కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పాతూరిప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ లు మాట్లాడుతూ కాలనీ లో లోవోల్టేజి సమస్యను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే కోటి 20 లక్షల వ్యయంతో 5, 8 ఎం వి ఏ ల ట్రాన్స్ఫార్మర్ లు మంజూరు చేయించడం గొప్ప విషయం అన్నారు. ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ తో పాటు విద్యుత్ డి ఈ శ్రీనివాసచారి. ఏడిరవికుమార్. ఏఈ రవీందర్ రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

*మిర్యాలగూడ.ప్రభాతవార్త:*

ప్రస్తుత వానాకాలం సీజన్ లో పరిసరాల పరిశుభ్రత లేక నీటి కలుస్తాం వల్ల అంటు వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున ప్రజలు వాటి పట్ల ప్రమాదంగా ఉండాలని 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గోదాల జానకి రాం రెడ్డి అన్నారు. గురువారం వార్డు పరిధిలోని సంతోష్ నగర్, కృష్ణ కాలనీ, శివాజీ నగర్ ల లో చెత్త కుప్పలు గుర్తించి వాటిని తొలగించేందుకు తమ సొంత ఖర్చుతో డోజర్ సహాయంతో వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) సహకారంతో స్థానిక మున్సి పల్ కమిషనర్ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో వార్డు పరిసర పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వాటిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తానన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వ్యర్థాలు వేయకుండా చూడడంతో పాటు, వాటి వల్ల వ్యాప్తి చెందే దోమల నివారణకు సకాలంలో చర్యలు చేపట్టకుంటే దోమల వ్యాప్తి తో అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని, మన వార్డు మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందుకు ప్రజలు అవగాహన కలిగి మున్సి పల్ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాథోడ్, ఉపేందర్, రమేష్ నాయక్ కాలనీవాసులు తదితరులున్నారు.

# మిర్యాలగూడ వార్త

## ఎంపిడిఓ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన సంగీత

*మాడుగులపల్లి, జులై 17ప్రభాతవార్త*



మండల పరిషత్ కార్యాలయం మాడుగులపల్లి లో, ఎంపిడిఓ గా పనిచేసిన తిరుమల స్వామి బదిలీపై వెళ్లగా, మాడుగులపల్లి మండల పరిషత్ కార్యాలయం లో, ఎంపిఓ గా విధులు నిర్వహిస్తున్న టీ సంగీత కు ఎంపిడిఓ, మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యత లను అప్పగిస్తూ, జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి ఉత్తర్వులను జారీ చేయగా, గురువారం నాడు ఆమె బాధ్యతలను స్వీకరించినట్లు తెలిపారు.

## తహసీల్దార్ ను కలసిన బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు

*మాడుగులపల్లి, జులై 17ప్రభాతవార్త*



నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సరోజ పావని ని, గురువారం నాడు తహసీల్దార్ కార్యాలయం లో, మండల బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి, మండలంలో, రెవిన్యూ విషయం లో ఉన్న పలు సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకుపోగా ఆమె సానుకూలంగా స్పందిస్తూ,నిబంధనలకు లోబడి సమస్యల పరిస్కారానికై చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమం లో మండల బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు జక్కలి ఇంధిర, సోషల్ మీడియా ఇంచార్జి దారమళ్ళ నాగరాజు, బీజేపీ మహిళా కార్యకర్తలున్నారు

## పేద విద్యార్థుల చదువు కోసం ఉచిత బస్సు ను నడపాలి

*మాడుగులపల్లి, జులై 17ప్రభాత వార్త*



మండల పరిధిలోని ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న, గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థిని,విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సౌకం ్యాన్ని కల్పించి, ఆయా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్యను ఆయా పాఠశాల స్థాయిలో నే, అందించేందు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చేపడుతున్న కార్యక్రమం లో భాగంగా, గురువారం నాడు డిఎస్పి ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆగమోత్కూర్ పాఠశాల లో, విద్యార్థుల, సంఖ్య, ఆయా పరిసర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థుల వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్ ను అడిగి తెలుసుకున్న డిఎస్ పి నాయకులు నగేష్ మహారాజ్ తదితరులున్నారు.

## మాజీమంత్రి జన్మదిన వేడుకల లో పాల్గొనండి

*మాడుగులపల్లి, జులై 17ప్రభాత వార్త*



జిల్లా మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు,సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడ ుకలకు,మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలపాల్సి ంది, గురువారం మండల కేంద్రలో నిర్వహించే, కార్యమానికి బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని, బిఆర్ఎస్ మాడుగులపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబాయ్య పిలుపునిచ్చారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మురళి సస్పెండ్

మెళ్లచెరువు జులై 17 (ప్రభాతవార్త)



విధులలో నిర్లక్ష్యం వహించిన మెళ్లచెరువు గిరిజనగురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మురళిని సస్పెండ్ చేసినట్లు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సీతాలక్ష్మి గురువారం తెలిపారు, గురుకుల పాఠశాల లో సమస్యలు పరిష్కరించి కావలసిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం విద్యార్థులు ధర్నా నిర్వహించగా ఆమె గురువారం పాఠశాలను సందర్శించారు, గురుకుల పాఠశాలలో సమస్యలను ఇబ్బందులను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నీటి సరఫరాకు పైపులైన్ల నిర్మాణానికి 2 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు, పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు, వైస్ ప్రిన్సిపల్ మధుకర్‌ని ఇన్ చార్జి ప్రిన్సిపల్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించారు, ఈ కార్యక్రమంలో బలరామ్ నటరాజ్ రవికుమార్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీసాయినాథుని పల్లకీ సేవ





మెళ్లచెరువు జులై 17 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం పల్లకీ సేవ ఉత్సవములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ పాల్గొన్నారు. స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియాంక నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో పంచామృత అభిషేకములు, పారాయణములు, మంగళహారతులు, పల్లకీసేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లోశివధనుంజయశర్మ, రాఘవశర్మ, సుదర్శనం ప్రసాదాచా ర్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచా ర్యులు ,చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారే పల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

మెళ్లచెరువు జులై 17 (ప్రభాతవార్త)



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండలస్థాయి గ్రామ పంచాయితీల కార్యదర్శుల ఉపాధి హామీ సిబ్బంది సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ వన మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అన్ని గ్రామాలలో1 లక్ష 54 వేల 693 మొక్కలను నాటాలని, పెంచాలని కోరారు. జూలై నెల ఆఖరునాటికి 75 శాతం గుంతలు తీసే కార్యక్రమం, 50 శాతం మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. గ్రామాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి దోమలను నివారించాలని అన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను నిర్మించే ఏర్పాటు చేయాలని దీని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. పంచాయితీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు గురించి వివరించారు. అన్ని గ్రామాలలో గల ప్రజలు తమ తమ ఇండ్లలో 46,408 మొక్కలు నాటాలని, అవిపోను మిగతా 1లక్ష 8 వేల285 మొక్కలు అన్ని గ్రామాల్లో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధతో నాటాలని, రోడ్లకు ఇరువైపులా, చెరువులపైన, కాలువకట్టలపైన, గ్రామ పురవీధుల కూడళ్లలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, దేవాలయాల్లో, సిమెంట్ పరిశ్రమలలో అవకాశం ఉన్న ప్రతిచోట శ్రద్ధగా మొక్కలు నాటాలన్నారు. మెళ్లచెరువు గ్రామంలో 20వేల మొక్కలు నాటాలని, వెంకటరామాపురం 3వేలు, ఎర్రగట్టుతండా 3వేలు, వేపలమాదారం 14,785, వెల్లటూరు 4వేలు,హేమ్లతండా 8 వేలు, కప్పలకుంటతండా 5వేలు, కందిబండ 9వేలు, నల్లబండగూడెం 3,500, మంగలికుంటతండా 3వేలు, రేవూరు 12వేలు, రామాపురం 15వేలు, యతిరాజపురంతండా 5వేలు, రామాంజనేయతండా 3వేల మొక్కలను శ్రద్ధగా నాటాలని కోరారు. ఈ సమావేశంలో ఏపివో కన్నెకంటి శైలజ, అల్లుబెల్లి సందీప్‌రెడ్డి, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, షేక్ రషీద్, బండి రామకృష్ణ, బాణోతు సునిత, కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యాంకుమార్, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటు పలుశాఖలసిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



నేరేడుచర్ల జూలై 17 (ప్రభాతవార్త)

జాతీయ స్పేస్ సెటిల్మెంట్ టాలెంట్ టెస్ట్ 2025లో నేరేడుచర్ల శ్రీ చైతన్య విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించి ప్రభంజనం సృష్టించారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ దేవరశెట్టి సత్యనారాయణ గురువారం తెలిపారు, అమెరికాలోని ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025లో జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి "ఎంబార్ గ్లో" ప్రాజెక్టు సాధించేందుకు విద్యార్థులు ఏ జాన్ పాల్, ఎం హర్షిత్ వర్మ, ఏ శశాంక్, ఆర్ లక్ష్మీ మదీపక్, టి పార్థు, డి సాత్విక్ రెడ్డి, జి షణ్ముఖేష్ లు కృషి చేశారని పేర్కొన్నారు, పాఠశాలప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తో పాటు చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య ఏజీఎం సుజిత కోఆర్డినేటర్ వెంకట్ డీన్ విజయకృష్ణ నాసా ఇన్ చార్జి శ్రీదేవి విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇటువంటి ఎన్నో బహుమతులను సాధించి తల్లిదండ్రులకి గురువులకి సమాజానికి మంచి పేరు తేవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఎడమ కాలువ నీటి విడుదల పై అధికార ప్రకటన ఇవ్వాలి

హుజూర్ నగర్ టౌన్, జూలై 17, (ప్రభాతవార్త) :



సాగర్ ఎడమ కాలువ సాగు నీటి విడుదలపై ప్రభుత్వం, నీటి పారుదల శాఖ అధికారులు స్పష్టమైన అధికార ప్రకటన చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురు వారం సిపిఎం పార్టీ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ నాగార్జునసాగర్ ప్రాజె క్టులో వానాకాలం పంటకు సరి పడా నీరు సమృద్ధిగా ఉందని హుజూర్ నగర్ నియోజకవర్గం లోని ఎడమ కాలువ కింద రైతు లు తమ వేలాది ఎకరాల్లో వరి నారు పెంచి పొలాల్లో నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం, సాగు నీటి అధికారు లు వెంటనే ఎడమ కాలువకు నీరు విడుదల చేసి నార్లు ఎండి పోకుండా చూడాలని కోరారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని సాగర్ నీటి ని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక

హుజూర్ నగర్ టౌన్, జూలై 17 (ప్రభాత వార్త) :



హుజూర్ నగర్ పట్టణంలో గురువారం హుజూర్ నగర్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక సంఘ నా యకులు నిర్వహించారు. ఈ ఎన్నికలో మొత్తం 105 మంది ఓటు హక్కును వినియోగించు కోగా మండల అధ్యక్ష పదవికి పోటీ చేసిన ఇద్దరిలో మర్స కట్ల శ్రీకాంత్ కు 76 ఓట్లు, ఇందిరాల రవికుమార్ కు 29 ఓట్లు వచ్చా యి. 47 ఓట్ల భారీ మెజారిటీతో పట్టణంలోని గోవిందపురానికి చెందిన మర్స కట్ల శ్రీకాంత్ గెలు పొందినట్లు ఎలక్షన్ కమిటీ చైర్మ న్ చేపూరి లక్ష్మణ్ పేర్కొన్నారు. నూతనం గా ఎన్నికైన మర్సకట్ల శ్రీకాంత్ కు జిల్లా అధ్యక్షులు కూకట్ పల్లి లాలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, స్థానిక నా యకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహే ష్, రామిశెట్టి రాము, అజంతా శ్రీనివాస్, కృష్ణ, ఎస్కే సైదా, సు ధాకర్, జలీల్ తదితరులు పాల్గొ న్నారు.




## దోమల నివారణకు చర్యలు



నేరేడుచర్ల జూలై 17 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా46వ రోజు గురువారం మురుగుకాల్వలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించి దోమల నివారణకు చర్యలు తీసుకున్నారు, పురపాలక సంఘం పరిధిలోని 2వ వార్డులోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్ ఏరియా యందు డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, మురుగు కాల్వలు పూడికలు తీయించారు, నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను , ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు సమ భావన సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ట్రిబుల్ ఐటీ బాసలో సీటు సాధించిన విద్యార్థిని



నేరేడుచర్ల జూలై 17 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తి చేసిన జి.శృతి రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ బాసరలో రెండవ జాబితాలో సీటు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు గురువారం తెలిపారు, ఈ సందర్భంగా విద్యార్థిని జి శృతి ని తల్లిదండ్రులు శోభా, సతీష్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు టి రాఘవరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, ఎల్ గోపయ్య, కె ఆర్ శ్యాంసుందర్రావు, ఎస్ అనిల్ కుమార్, కె.సైదులు, డి ఏసుపాదం, బి లింగయ్య, ఎం శ్రీనివాసరెడ్డి తదితరులు అభినందించి సన్మానించారు

## ప్రజా సమస్యలపై ఉద్యమించే విప్లవ పార్టీలకు మద్దతు ఇవ్వాలి

నేరేడుచర్లజూలై 17 (ప్రభాతవార్త)

నిరంతరం ప్రజా సమస్యలపైన ఉద్యమం చేస్తున్న విప్లవ పార్టీలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని సీపీఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. గురువారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కారంచేడు ఘటన జరిగి నేటిక 40 సంవత్సరాలు అయిందన్నారు. ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1985 జూలై 17న కారంచేడులో దగ్గుబాటి చెంచురామయ్య ఆధ్వర్యంలో అమాయకులైన దళితులపైన దాడి చేయ్యగా 7గురు మృతి చెందగా మరో 100 మందికి తీవ్ర గాయాలైనాయని ఈ సందర్భంగాగుర్తు చేశారు. అవే దాడులు ఇంకా దేశంలో అక్కడక్కడా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దౌర్జన్యాలను అరికట్టాలంటే కేవలం విప్లవ పార్టీలకే సాధ్యమవుతుందని పేర్కొన్నారు అలాంటి పార్టీలకే ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఈసమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, టీయుసీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పివోడబ్ల్యు జిల్లా అధ్యక్షులు వాస కరుణాకర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు అంబటి బిక్షం, లక్ష్మి, పాతిమా, కృష్ణమ్మ, మరియమ్మ, సుమలత, శ్యామల తదితరులు పాల్గొన్నారు

# జల కడవలెత్తిన రాజపేట జనం

## గ్రామమంతా జలాభిషేకాలు వానలు కురవాలంటూ బొడ్రాయికి పరమశివుడికి పూజలు

*.... రాజాపేట, జూలై 17 ప్రభాతవార్త*

నిత్యం మేఘావృతమై వర్షాలు పడకుండా ప్రజలను, రైతులను ఊరిస్తుండడంతో వరుణ దేవుడు కరుణించాలని, వానలు కురవాలని వేడుకుంటూ రాజపేట మండల కేంద్రంలోని ప్రజలందరూ గురువారం ప్రత్యేక పూజలు చేసి జలాభిషేకాలు నిర్వహించారు. ముందు రోజు డప్పు చాటింపు చేయగా ప్రతి ఇంటి నుండి



మహిళలు, రైతులు ప్రత్యేక బిందెలలో వేప కొమ్మలు పెట్టి ఊరేగింపుగా బొడ్రాయికి, శివాలయంలో పరమశివుడికి నీటితో అభిషేకం చేసి మొక్కులు మొక్కారు. కోట్ల రూపాయల విలువైన వర్షం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు రాజపేట గ్రామస్తులు రైతులు చెప్పారు. సేద్యం చేసిన పంటలు ఎండిపోవడం,



[illegible] విత్తనం మాడిపోవడం, తాగునీటికి [illegible] ఇబ్బందులు తలెత్తడం మొదలయ్యాయని ప్రజలు చెప్పారు. వానలు కురవకపోతే భవిష్యత్తు భయాందోళనగా మారే పరిస్థితిలు ఉన్నాయని చెబుతున్నారు. దేవుడిపైనే భారం వేసినట్లు మహిళలు, రైతులు, ప్రజలు చెబుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య తీవ్రమైన బెంచీల కొరత....

*. రాజాపేట, జూలై 17 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత ఏడాది కంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కాగా గత కొన్ని సంవత్సరాల నుండి ఫర్నిచర్, బెంచీల కొరత వెంటాడుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని దాదాపు అన్ని ప్రాథమిక పాఠశాలలో ఫర్నిచర్ కొరత ఉంది. మండలంలో మొత్తం 26 ప్రాథమిక పాఠశాలలండగా 1026 మంది విద్యార్థులు కొనసాగుతూ కొత్తగా సగం మంది విద్యార్థులు 616 మంది ప్రభుత్వ పాఠశాలలో చేరారు. జిల్లాలో ఉత్తమ సంఖ్య చేరినట్లు రాజాపేట మండలానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి పర్యవేక్షణలో రాజపేట ఎంఈఓ చందా రమేష్ గుప్తా ప్రణాళిక



బద్ధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి సక్సెస్ అయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రతి ఒక్కరికి బెంచీల సదుపాయం ఉంటుందని ఉపాధ్యాయులు బడిబాటలో ఇచ్చిన హామీలు పేరెంట్స్ గుర్తుచేస్తూ వస్తున్నారు. దాదాపు 400 డేస్క్ బెంచీలు అవసరమని కొన్ని పాఠశాలల్లో టేబులు, కుర్చీలు కూడా అవసరమని ఎంఈఓ నివేదిక పంపిన ఫలితం లేకుండా పోయింది. కొన్ని పాఠశాలల్లో దాతలు ముందుకొచ్చి డెస్క్ గురించి లు కొన్ని ఇవ్వగా అన్ని పాఠశాలల్లో బెంచీల సమస్య విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. అత్యధికంగా రఘునాథపురం గ్రామంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉండడం కొత్తగా అధిక సంఖ్యలో పాఠశాలలో చేరడంతో 100 డెస్ట్ బెంచీలు అవసరం ఉన్నాయి. ఆయా గ్రామాలలోని దాతలు ఇతర ప్రాంతాల్లో సెటిల్ అయిన వారు తమ సొంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఫర్నిచర్ కొరత తీర్చాలని ఎంఈఓ చందా రమేష్ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం కూడా పాఠశాలల్లోని ఫర్నిచర్ సమస్య కొరతను తీర్చాలని పలువురి సందర్భంగా కోరారు.

## ప్రజా రవాణాకు కృషి చేసిన అయిలన్న

*ఆలేరు జులై 17 ప్రభాతవా ర్త*

ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు కూకట్ పల్లి డిపో కు చెందిన ఆర్ టి సి బస్ ను జగద్గిరిగుట్ట నుండి ఆలేరు, బహుద్దూర్ పేట, మంతపురి, దిలావర్ పూర్, ఇక్కుర్తి, శర్బనాపురం, మటూర్, అమ్మనబోల్, గోలనుకొండ మీదుగా జీడికల్ వరకు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ హరి తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ఆలేరు మండల నాయకులు బుగ్గ నవీన్ మాట్లాడుతూ. ఆలేరు ప్రాంతంలోని మా గ్రామాల ప్రజలకు తమ అవసరాల దృష్ట్యా ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు మా ప్రాంత ప్రజా రవాణా అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రజానాయకుడు, పేదల పెన్నిధి బీర్ల అయిలయ్య , కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి



ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సీఐ శ్రీలత, ఏ డి సీ సూరిబాబు, కాంగ్రెస్ నాయకులు శీల బాలకృష్ణ, జన్నే సిద్ధులు, సిరిగిరి సారయ్య, క్యాసగళ్ల రమేష్, తండా మధు, లాగ్గాని కుమార్, జల్తార్ రాజు, మటూరి రాజు, ఝాన్సీ, గ్రామస్తులు సూదగాని సత్యరాజయ్య, రాజు, కందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



*యాదగిరిగుట్ట, జూలై 17 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట పట్టణంలో అగ్నిమాపక కేంద్ర కార్యాలయాన్ని ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య,ఎమ్మెల్సీ నెలకంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంత రావు లతో కలిసి ప్రారంభించారు. అగ్నిమాపక పోలీసులు అందజేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం అగ్నిమాపక వాహనాలను, పనిముట్లు, పరికరాలు, మిషన్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఎక్కడ ప్రమాదం జరిగిన విపత్తులు ఎదురైన మొదటగా స్పందించే శాఖ అగ్నిమాపక శాఖ, ఇట్టి అగ్నిమాపక శాఖ ఉన్న పేరును 2009 లో రాష్ట్ర విపత్తులు స్పందన , అగ్నిమాపక శాఖగా పేరు మార్చారని, ఇలాంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఇలాంటి భవనాన్ని డొనేట్ చేసిన పలు సంస్థలకు అభినందనలు తెలిపారు. తమ సంస్థ సంపాదించిన దాంట్లో విపత్తుల సమయంలో ప్రాణాలకు ప్రాణంగా పెట్టి పోరాడే వారికి ఇలాంటి భవనం నిర్మించి ఇవ్వడం సంతోషకరమన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి సాయం



*యాదగిరిగుట్ట, జూలై 17 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తు జూన్ 19 వ, తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించిన 2020 బ్యాచ్ కానిస్టేబుల్ మాన్సింగ్ కుటుంబానికి తోటి 2020 బ్యాచ్ కానిస్టేబుల్స్ అందరు కలిసి తమవంతు సహాయంగా రెండు లక్షల ఇరువై వేల రూపాయలు(2,20,000/) ఆర్థిక సహాయం గురువారం అందజేసినారు. ఈ కార్యక్రమంలో 2020 బ్యాచ్ కానిస్టేబుల్స్ కోటి,బిక్షం, గోపీచంద్, అశోక్, శ్రీధర్, రాజా గౌడ్,రాజేష్, అబ్దుల్ కలాం ఇతర తోటి 2020 బ్యాచ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త



## వార్డు ప్రజలకు అందుబాటులో ఉండాలి



*. ఎమ్మెల్యే ఆలేరు జులై 17 ప్రభాతవార్త*

ఆలేరు నగర పురపాలక సంఘం ప్రజలు వార్డు అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ వెలికంట్ల సత్యం లు అన్నారు. గురువారం ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట వార్డు నూతన కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మొక్కలు నాటి, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రతి వార్డు ఉద్యోగి ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో యాదాద్రి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, కమిషనర్ బి. శ్రీనివాస్, వార్డు అధికారి లావణ్య,నాయకులు మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, వట్టిపల్లి సిద్ధిరాజు, సిద్దిమల్లి, లక్ష్మణ్, కుళ్ళ సిద్దులు, సత్తయ్య, బుచ్చయ్య, పర్శి నరేశ్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు ఉత పవన్,వినయ్, రంజిత్, సిబ్బంది యాదగిరి,దొంతుల ఎల్లయ్య, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి



*ఆలేరు జులై 17 ప్రభాతవార్త*

ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా యుద్ద ప్రాతిపదికన ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో జూలై 22 న స్థానిక ఆలేరు ఎస్ బీ ఐ కి ఎదురుగా జరిగే బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు,విద్యార్థులు, యువకులు, మహిళలు,కార్మికులు, ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పోరాట కమిటీ కన్వీనర్ పశుపునూరి వీరేశం,నాయకులు ఆర్.జనార్ధన్, మొరిగాడి చంద్రశేఖర్,చెక్క వెంకటేష్, కల్లెపు అడివయ్య,నంద గంగేశ్, కెమిడి ఉప్పలయ్య,పంగ రవి లు కోరారు.గురువారం పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఆలేరు ఆర్య వైశ్య భవన్ లో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సమావేశం జరిగింది అని,ఆలేరు లో వై ఎస్ ఎన్ గార్డెన్ లో ప్రభుత్వ కార్యక్రమానికి హాజరైన స్థానిక ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య కు ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా యుద్ద ప్రాతిపదికన ప్రకటించాలని మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాధన కమిటీ నాయకులు ఎం. డీ .సలీం,మొరిగాడి రమేష్, బేజాడి కుమార్,చిర బోయిన కొమురయ్య, చిర బోయిన రాజయ్య,అంజి బాబు,పాత్రికేయులు ఎలుగుల కుమారస్వామి, మంచన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 10లక్షల చెక్కు అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల

*రాజపేట, జూలై 17 ప్రభాతవా ర్త*

రాజపేట మండలం సింగారం గ్రామం లో సంవత్సరం క్రితం కటికల తార ప్రమాదవశాత్తు పాము కాటుతో మరణించగా మహిళా సమాబావన సంగం శ్రీనిధి బ్యాంకు నుండి పది లక్షల రూపాయలు ఇన్సు రెన్సు మంజూరు అయినందున గురువారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా చెక్కు అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ హన్మంతరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిరెడ్డి, శ్రీనిధి మేనేజర్, ఏపీఎం, సీసీ లు వీ. ఓ. అధ్యక్షులు, వోఓఏ లు పాల్గొన్నారు.

# రైతాంగానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

*నాగారం జూలై 17 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి కావాల్సిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్నందున ప్రభుత్వం తక్షణమే సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రతి రాష్ట్రం ప్రణాళికలు రూపొందించుకొని ఏ భూమిలో ఏ పంట పండుతుందో ప్రజలకు ఎంత పంట అవసరమో అంచనా వేసి వాటికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, బ్యాంకు రుణాలు రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం కల్తీ విత్తనాలు, పురుగుల మందుల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే నకిలీ పురుగుల మందులు, విత్తనాలు లేకుండా చూడాలన్నారు. దేశంలో నిరుద్యోగం అసమానతలు



పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం నాగారం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి అర్వపల్లి వజ్జా శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా నాయకులు సిగ వెంకన్న పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు టేబులు పంపిణీ

*తిరుమలగిరి జూలై 17 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని తొండ ప్రభుత్వ పాఠశాలలోనే ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని విజ్ఞాన భారతీయ ఇంజనీరింగ్ కళాశాల చైర్ పర్సన్ గౌతమ్ రావు అన్నారు వి బి ఐ టి కళాశాల చెందిన పలువురు విద్యార్థులు స్ట్రీట్ అవసరమైన అవసరాలను గుర్తించి రెండు లక్షల రూపాయల విలువైన సైన్స్ ల్యాబ్ వస్తువులు కంప్యూటర్ టేబుల్స్ సౌండ్ సిస్టం సీసీ కెమెరాలను గురువారం పాఠశాలకు అందించారు ఈ సందర్భంగా గౌతమ్రా మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత ఉండాలని యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు ప్రభుత్వ పాఠశాలను యువత బలోపేతం చేయాలని కోరారు. గ్రామాలలో అందరూ కలిసికట్టుగా ఉంటే అభివృద్ధి చెందుతాయని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని విద్యార్థులు యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ శాంతయ్య హైదరాబాద్ డిప్యూటీ డిఈఓ గాజుల శ్రీనివాస్ స్వరూపా రాణి పోతులయ్య స్నేహ రెడ్డి బాలాజీ ఎన్ శాతవాహనరావు రామాంజనేయ సోమనారాయణ వినోద రావు పుల్లయ్య వెంకన్న లక్ష్మయ్య ఎస్ఎంసి చైర్మన్ మేడా అనిత ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా.

*తుంగతుర్తి . జులై 17. ప్రభాతవార్త.*

గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని తనిఖీ చేసి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సుమారు రూ.1 కోటి 50 లక్షలతో నూతన బిల్డింగ్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు, గ్రామాల్లోని గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. జిల్లాలో బడుగు బలహీన వర్గాల యువతి, యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరంతరం కష్టపడి చదివి ఉన్నతమైన ఉద్యోగాలు పొందడం గర్వించదగ్గ విషయమన్నారు. గ్రంథాలయం ఇరుకుగా ఉన్నందున తక్షణమే నూతన బిల్డింగ్ నిర్మాణం కోసం జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి ప్రత్యేక నిధులు మంజూరుకి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని ప్రతి ఒక్కరు వినియోగించుకుని విజ్ఞానవంతులు అవ్వాలని, గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలను విద్యార్థులు, పాఠకులు, సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తక పఠనం, ద్వారా మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగుల భవనంలో మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా



శాలువాలతో సన్మానించారు. పలువురు ఆర్యవైశ్యులు ఆర్యవైశ్య సంఘం భవనం ప్రహరీ నిర్మాణానికి నిధులు ఇప్పించాలని కోరగా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకులు రంగారావు, శ్యాంసుందర్ రెడ్డి, సోమయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య, బండారు దయాకర్, పాలవరపు సంతోష్, ఓరుగంటి శ్రీనివాస్, తల్లాడ కేదారి, గోపారపు సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఈగ నాగన్న, ప్రధాన కార్యదర్శి గుండా శ్రీను, కోశాధికారి మాశెట్టి వెంకన్న, సుభాష్, నాగన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే ఆయుధం

*తుంగతుర్తి . జులై 17.ప్రభాతవార్త.*

ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ఆడబిడ్డలు ముందుకు సాగాలని సిడిపిఓ శ్రీజ విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలలో తెలంగాణ ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రుల భరోసా పై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలకు చదివే ఆధారమని సమాజంలో ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు చదివి వారి కాళ్లపై వారు నిలబడాలని అన్నారు. విద్య ద్వారానే ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. బాలికల చదువుల కోసం తెలంగాణ ప్రభుత్వం గురుకులాలతో పాటు విదేశీ విద్య సైతం తోడ్పాటునందిస్తుందని ఇలాంటి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ముందుకు సాగాలని కోరారు. ఒత్తిడిని ఎదుర్కొనే శక్తిని కూడగట్టుకొని వాటినిజం .ప్రతి ఒక్కరి



జీవితంలో ఒత్తిడి అనివార్యమని దానిని ప్రశాంతంగా ఎదుర్కోవడం మన చేతిలోనే ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి,ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బాలేంల ఉప్పలయ్య, ఉపాధ్యాయులు

# జూనియర్ కాలేజీకి విరాళం

*తిరుమలగిరి జూలై 17 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అభివృద్ధి కొరకు రిటైర్డ్ టీచర్ కందుకూరి కృష్ణమాచారి 5000 రూపాయలు మరియు పిఎసి ఎస్ చైర్మెన్ పాలెపు చంద్ర శేఖర్ రూ.5000 రూపాయలు నగదు బహుమతి విరాళంగా గురువారం నాడు ఇచ్చి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. వారి ఉదారతను కొనియాడుతూ కళాశాల ప్రిన్సిపల్ బచ్చలకూరి మృత్యుంజయ, సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులు బాల్తా శ్రీనివాస్ మరియు అధ్యాపకులు వారికి ప్రత్యేక మైన అభినందనలు తెలియజేశారు. కళాశాల అభివృద్ధి కొరకై పట్టణంలోని ప్రముఖులు విరాళం అందజేసి జూనియర్ కాలేజీని అభివృద్ధి పరచాలని ప్రిన్సిపల్ కోరారు



## సూర్యాపేట వార్త



# కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

*తుంగతుర్తి. జూలై 17. ప్రభాతవార్త.*



జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ను పెంచాలని ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ సెక్రెటరీ భీమ్ సింగ్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ల పెంపుతో పాటు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని అన్నారు. హాజరు శాతం పెంచడం కోసం ఇంటర్మీడియట్ బోర్డు ప్రతి శనివారం బోర్డు టైం టేబుల్ ప్రకారం పిల్లలతో ఆట పాటలు ,హెల్ప్ ప్రోగ్రాం నిర్వహించాలని సూచించారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం భీమ్ సింగ్ ని శాలువాలతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజా మోహన్ రావు అధ్యాపకులు అధ్యాపక ఇతర సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా యాదగిరి

*నాగారం జూలై 17 ప్రభాతవార్త*



నాగారం మండల ఫెర్టిలైజర్స్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షునిగా చిత్తలూరు యాదగిరి ప్రధాన కార్యదర్శిగా కప్పల శంకర్ ఉపాధ్యక్షుడిగా పోర్ల యాదగిరి కోశాధికారిగా మంగదుర్ల మహేష్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి

*సూర్యాపేట టౌన్, జూలై 17, ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు భాగస్వామ్యం కావాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్షీ మ్రకాంత్ తెలిపారు. గురువారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పిలుపుమేరకు ఆర్యవైశ్య హరిత స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటకు చెందిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంయుక్తకార్యదర్శి,యువ వ్యాపార వేత్త సోమ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ లోని కనకదుర్గ దేవాలయం లో 32 పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చల్లా లక్షీ మ్ర కాంత్ మాటాడుతూ రోజురోజుకు పర్యావరణము క్షీ ణించిపోతుందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ,ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కలకోట లక్ష మ్రయ్య,మిట్టపల్లి రమేష్, బచ్చు పురుషోత్తం ,మంచాల శ్రీనివాస్ కనకదుర్గ దేవాలయం అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ,కమిటీ తూడి విద్యాసాగర్, మిర్యాల కొండల్ రావు, ముప్పరపు బాబురావు,చల్లా సత్య నారాయణ, కందిమల్ల సత్యనారాయణ,కందిబండ సూరయ్య బజ్జూరి శ్రీనివాస్,వంగపల్లి బాలకృష్ణ,విజయలక్షి మ్ర,సరిత తదితరులు

# ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**

*భువనగిరి, జులై 17 ప్రభాతవార్త:*



ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యాధిక సక సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు గురువారం ఆయన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... జిల్లాలో ఏ ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యధికంగా నార్మల్ డెలివరీలు జరిగాయో అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ,ప్రజలకి సరిగా వైద్యం అందిస్తున్నట్లు అని అన్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్ని ప్రభుత్వ స్కూల్స్,హాస్టల్ లలో మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేయాలన్నారు. మెడికల్ ఆఫీసర్స్ అందరూ ఈ విద్యా సంవత్సరంలో మాతో పాటు కలిసి హాస్టల్ నిద్ర చేయాలన్నారు. ఇప్పుడే కొత్తగా హాస్టల్స్ లో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు వచ్చారనీ, వాళ్ళతో మాట్లాడండి, హోమ్ సిక్ గా ఉన్నవాళ్ళకి కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. మండలాల్లో ఉన్న సి.హెచ్. సి సెంటర్స్, పి.హెచ్. సి సెంటర్స్ లలో ఖచ్చితంగా మెడికల్ ఆఫీసర్ అందుబాటులో ఉండాలన్నారు. కొంత మంది మధ్యాహ్నం తర్వాత వెళ్లిపోతున్నారని కొన్ని పి హెచ్ సి లలో ఓపి కూడా సరిగా ఉండటం లేదు అలాంటి సెంటర్ లలో ఓపి పెరగాలి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీ సంఖ్య కూడా పెరగాలి మన ఆసుపత్రి లలో కూడా ప్రైవేట్ ఆసుపత్రి ల కంటే మెరుగైన వైద్య సదుపాయాలు ఉన్నాయి ప్రభుత్వ ఆసుపత్రులు అన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మెడికల్ ఆఫీసర్ లకు ఉంది అన్నారు. వర్షాకాలం లో ప్రజలు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. వచ్చే 15వ ఆగష్టు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు అత్యధికంగా చేసిన వారికి, ఓపి సేవలు ఎక్కువగా అందించిన వారికి మాత్రమే క్రైటీరియా తీసుకొని అవార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ.. ఫీల్డ్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని చెప్పారు. సాధారణ కాన్పుల శాతాన్ని పెంచడంలో, స్పేసింగ్ మెథడ్స్ వినియోగాన్ని ప్రోత్సహించడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని చెప్పారు. మాల్న్యూట్రిషన్ నివారణకు, పుట్టిన క్షణం నుండే 60 సంవత్సరాల లోపు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో, కుటుంబ నియంత్రణలో ఉత్తమ సేవలు అందించిన వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రశంసాపత్రాలు అందుకున్నారు .స్పేసింగ్ పద్ధతులు దీర్ఘకాలంగా ఉపయోగించిన దంపతులకు, ఒక శిశువుతో కుటుంబ నియంత్రణ చేసుకున్న వారికి ప్రోత్సాహకాలను అందజేశారు.

ఈ కార్యక్రమములో డా. యశోద, ప్రోగ్రాం ఇన్‌చార్జ్, డా. సాయి శోభ, డా. శిల్పిని, డా. రామకృష్ణ, డా. సుమన్ కళ్యాణ్, డెమో అంజయ్య , వైద్యాధికారులు, సూపర్ వైజర్లు కె, ఆశా కార్యకర్తలు, , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొను'గోల్'మాల్


**ఎత్తింది 1034 బస్తాలు.. ట్రక్ షీట్‌లో 1534 బస్తాలు**

**సంగెం వెలుగు పిపిసి కేంద్రంలో వెలుగు చూసిన బాగోతం**

**వడ్లు లేకుండానే మింగిన రూ.10 లక్షల నిధులు**

**ధాన్యం తేకున్నా కాజేసిన ధనం**

*భువనగిరి, జూలై 17 ప్రభాతవార్త*



ఆ రైతు అంతమొత్తం ధాన్యంను పండించలేదు.. అంత మొత్తంలో ధాన్యం బస్తాలను దిగుమతి చేయలేదు.. అంత మొత్తంలో బస్తాలు మిల్లులోకి దిగుమతి కాలేదు.. అయినా ఈ మాయమారి చూడు చేసిన మాయతో 500 ధాన్యం బస్తాలు పుట్టుకొచ్చాయి. కేంద్రం నుంచి మిల్లుకు ధాన్యం చేరకపోయినా రికార్డుల్లో మాతం ధాన్యం దిగుమతి అయ్యింది. ప్రభుత్వ ఖజానాకే టోకరా వేసిన వింత విక్రయ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామంలో ఏర్పాటు చేసిన పిపిసి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ అవినీతిలో భాగస్వాములైన వారి మధ్య వాటాల పంపకాల్లో వచ్చిన తేడాలతో బయటకు పొక్కిన ఈ నిర్వాహకంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

రైతులు పండించిన ధాన్యంను చివరి గింజ వరకు కొంటామని ప్రభుత్వం ఆ దిశగా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించింది. ఇందులో భాగంగా వలిగొండ మండలం సంగెం గ్రామంలో వ్యవసాయ సహకార పరపతి కేంద్రం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. యాసంగి సీజన్‌లో సంగెం కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలును నిర్వహించారు. కొనుగోలు కేంద్రం నిర్వహించిన సెంటర్ నిర్వాహకులు ట్రక్ షీట్ల నిర్వాఖం పేరిట మాయాజాలం సృష్టించారు. రైతు అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అక్రమాలకు తెరదీశారు. సంగెం గ్రామానికి చెందిన పన్నాల శేఖర్‌రెడ్డి అనే రైతుకు వరి ధాన్యంను పండించారు. పండించిన ధాన్యంను సంగెం గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో 1034 బస్తాల ధాన్యంను విక్రయించారు. ఇక్కడే కొనుగోలు కేంద్ర నిర్వాహకులు అతి తెలివిగా వ్యవహరించి ఒకే రైతు పేరిట రెండు ట్రక్ షీట్లను వేర్వేరుగా నమోదు చేశారు. వాస్తవానికి సదరు రైతు పండించిన 1034 బస్తాల ధాన్యంకు అదనంగా మరో 500 బస్తాలను ధాన్యం లేకపోయినప్పటికీ తప్పుడు గణాంకాలు జోడించి రెండు ట్రక్ షీట్లను వ్రాశారు. రెండింటిలో సదరు రైతు పేరు పేర్కొంటూ ఒకదానిలో 787 బస్తాలు(ట్రక్ టీష్ నెం. 17115) తేదీ 27.05.2025న నమోదు చేయగా, మరో ట్రక్ షీట్‌లో 747 బస్తాలు( ట్రక్‌షీట్ నెం. 17105) తేదీ 29.05.2025 ద్వారా నమోదు చేసి ఆ సెంటర్‌కు కేటాయించిన రైస్ మిల్లుకు తరలించారు. అయితే మిల్లు వద్ద కూడా ధాన్యం బస్తాలు మొత్తం లేకపోయినప్పటికీ 1534 బస్తాలు దిగుమతి అయినట్లుగా ట్రక్‌షీట్లు నమోదు చేయడంతో ఆశ్చర్యంకు గురి చేసింది.

వెలుగులోకి ఇలా..

అదనంగా ట్రక్‌షీట్‌లో 500 బస్తాలను చేర్చి మిల్లులో దిగుమతి అయినట్లుగా సజావుగా వ్యవహారాన్ని నడిపిన వక్రబుద్ధి నిర్వాహకులు తర్వాత రైతు పేరు మార్చడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బస్తాలను తూకం వేసే సమయంలో ట్యాబ్ ఎంట్రీ చేసే వ్యక్తికి అనుమానం రావడంతో ఈ బాగోతం బయటపడింది. తూకం వేసిన తర్వాత రైతుకు సంబంధించిన ధాన్యం బస్తాలు 1034 బస్తాలు ఉండాల్సి ఉండగా, 1534 బస్తాల వరకు చూపించడంతో ఈ ధాన్యం కొను'గోల్'మాల్ వ్యవహారం గుట్టు రట్టైంది. ఒక్క రైతు పేరిటనే 500 బస్తాలను అదనంగా సెంటర్ ఇంచార్జ్ చూపించడంతో ట్యాబ్ ఎంట్రీ నిర్వాహకులు మరో అడుగు ముందుకు వేసి మూడో కంటికి తెలియకుండా తమ అనుకూల రైతుల వివరాలను ట్యాబ్‌లో నమోదు చేసి రూ.4.60 లక్షల నిధులను కాజేశారు. అదనంగా వ్రాసిన బస్తాలను నేను చెప్పిన వ్యక్తుల పేర్లపై నమోదు చేయకుండా వేరే వ్యక్తుల పేర్ల మీద ఎలా నమోదు చేశారని అటు సెంటర్ ఇంచార్జ్, ఇటు ట్యాబ్ నిర్వాహకులు గర్షణకు దిగడంతో పరిస్థితి బయటికి పొక్కింది. ఈ మేరకు ఫిర్యాదు రూపకంగా ఉన్నతాధికారులకు చేరింది. గ్రామంలో జరిగిన ధాన్యం కొనుగోలు వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపించాలని ఆ గ్రామస్తులు కిరణ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కొస మెరుపు ఏమిటంటే ఈ సీజన్‌లోనే ఇదే తరహాలో 400 బస్తాలను సృష్టించి ప్రభుత్వ నిధులను మింగారన్న ఆరోపణలు గ్రామంలో చెక్కర్లు కొడుతున్నాయి. సమగ్ర విచారణ చేపడితే రూ.లక్షల కుంభకోణం వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.




# డీట్ యాప్ రిజిస్ట్రేషన్ నమోదు పై అవగాహన సదస్సు

*అడ్డగూడూరు, జులై 17 ప్రభాతవార్త:*




నూతన పరిశ్రమలకు, వివిధ రంగాలకు చెందిన అన్నిరకాల సంస్థల్లో ఉద్యోగ ఖాళీల సమాచారాన్ని నిరుద్యోగ చేరవేసేందుకు ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) యాప్ రిజిస్ట్రేషన్ నమోదు పై అవగాహన సదస్సును గురువారం ఎంపీడీవో శంకరయ్య అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఈడీపీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల కొరకు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన డీట్ యాప్ పోస్టల్ లో గ్రామీణ నిరుద్యోగ యువత తమ అర్హతలు, నైపుణ్యం, అనుభవం తదితరాలను నమోదు చేసుకుంటే వారికి ఉద్యోగ ఖాళీల సమాచారం అందుతుందన్నారు. ఈ యాప్ ను సద్వినియోగం చేసుకొని నిరుద్యోగులు, మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారవ్వాలని సూచించారు. అనంతరం డీట్ యాప్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ప్రత్యేక అధికారి, అన్ని గ్రామాల కార్యదర్శులు కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరువు నింపడానికి సహకరించిన గ్రామస్థులు

**అభినందించిన నాయకులు**

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 17*



నిరంతరం ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తున్న జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంల అడుగుజాడల్లో పయనిస్తూ వారి ఆశీస్సులతో నార్కట్పల్లి చెరువు ఎడవల్లి చెరువు నింపడానికి తమ సొంత భూమి నుండి దారి పోవడానికి సహకరించిన గ్రామస్థులు మిత్రులు అయిన మచ్చ నరేష్, బాత్క మహేష్, బాత్క శ్రీకాంత్ మిత్రులు తమ భూమి ఇవ్వడంతో చెరువు నింపడానికి అడ్డంకులు తొలగినవి. దీంతో చెరువు పనులు పూర్తి కావడానికి సహకరించిన మిత్రులకు మండల నాయకులు , గ్రామస్థులు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎడవల్లి చెరువు ,నార్కట్పల్లి చెరువులలో తొందరలో నీళ్లు వస్తాయి అని ఆశిస్తున్నామని, వీలైనంతవరకు రైతులందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, చెరుకు పెద్దులు, తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జూలై 9 దేశవ్యాప్త సమ్మె స్ఫూర్తితో ఉద్యమించాలి



సూర్యాపేట టౌన్, జూలై 17, ప్రభాతవార్త

:కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక ప్రజా విధానాలను ఎండబెడతావ్ దేశవ్యాప్త సమ్మె జూలై 9 ని స్ఫూర్తి తో ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె ఈశ్వర్ రావు కార్మికులను కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సిఐటియు జిల్లా కమిటీ ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ దేశంలో సమ్మె సందర్భంగా 30 కోట్ల మంది సమ్మెలో పాల్గొన్నారు ఈ సమయంలో ఉద్యోగులు స్కీం వర్కర్లు ప్రైవేట్ సెక్టార్ కార్మికులు అత్యధికంగా పాల్గొన్నారని, పని గంటలు పెంచాలని చూస్తున్న ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోకపోతే ఒక్కరోజు సమ్మె కాదు నిరవధిక సమ్మె చేయటానికి సిద్ధంగా ఉంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రాంబాబు నెమ్మాది వెంకటేశ్వర్లు సిఐటియు కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి మ్మ బుర్ర శ్రీనివాస్ యల్కా సోమయ్య గౌడ్ శీలం శీను సోమపంగు రాధాకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు వట్టపు సైదులు బచ్చలకూరి స్వరాజ్యం వజ్జ సైదులు యాకూబ్ కృష్ణ గీత తదితరులు పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక ప్రజా విధానాలను ఎండబెడతావ్ దేశవ్యాప్త సమ్మె జూలై 9 ని స్ఫూర్తి తో ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె ఈశ్వర్ రావు కార్మికులను కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సిఐటియు జిల్లా కమిటీ ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ దేశంలో సమ్మె సందర్భంగా 30 కోట్ల మంది సమ్మెలో పాల్గొన్నారు ఈ సమయంలో ఉద్యోగులు స్కీం వర్కర్లు ప్రైవేట్ సెక్టార్ కార్మికులు అత్యధికంగా పాల్గొన్నారని, పని గంటలు పెంచాలని చూస్తున్న ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోకపోతే ఒక్కరోజు సమ్మె కాదు నిరవధిక సమ్మె చేయటానికి సిద్ధంగా ఉంటామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రాంబాబు నెమ్మాది వెంకటేశ్వర్లు సిఐటియు కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి మ్మ బుర్ర శ్రీనివాస్ యల్కా సోమయ్య గౌడ్ శీలం శీను సోమపంగు రాధాకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు వట్టపు సైదులు బచ్చలకూరి స్వరాజ్యం వజ్జ సైదులు యాకూబ్ కృష్ణ గీత తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## భాస్కర్ రావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

భువనగిరి రూరల్ జులై 17 ప్రభాతవార్త



:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం భువనగిరి పురపాలక సంఘంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర రావు, మున్సిపల్ కమిషనర్ రామలింగం పలు వార్డులలో పర్యటించారు. తడి చెత్త, పొడి చెత్త వేరుగా చేసి పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో మహిళలకు వివరించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై వార్డులలో స్ప్రే చేయాలని, నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెత్తాచెదారమును రోజువారీగా శుభ్రం చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ బాలురు కళాశాల యందు మెప్మా వారి ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేసి, కౌంటర్ కు ఒక ప్రత్యేకత ఉండే విధంగా మహిళా సంఘాల వారు ఉత్పత్తి చేసే వివిధ రకాల తెలంగాణ తినుబండారాలకు సంబంధించిన అన్ని రకాల వంటలను ఫుడ్ ఫెస్టివల్ లో ప్రదర్శించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశారు. ప్రజలకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలుగు ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, రెవెన్యూ అధికారి, శానిటరి ఇన్స్పెక్టర్, ఇన్చార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇంచార్జి టౌన్ మిషన్ కో ఆర్డినేటర్, కమ్యూనిటి ఆర్గనైజర్, మహిళలు, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# గొల్ల కురుమల జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 17 ప్రభాతవార్త



పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. మండల పెంపకం దారుల సమావేశం గురువారం నారాయణపురంలో నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా గొర్రెలు, మేకల పెంపకం దారుల జిల్లా 3వ మహాసభలను ఈ నెల 22న రాయగిరిలోని లింగబసవేశ్వర గార్డెన్స్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో పెంపకం దారులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. జీవాలకు నట్టల నివారణ మందులు వేసి రెండేళ్లు గడుస్తున్నా నేటి వరకు అందించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవాలకు నట్టల నివారణ మందులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ బండారు నర్సింహా, కొండె శ్రీశైలం, బద్దుల వెంకటేశం, జెనిగల యాదయ్య, గాజుల అంజయ్య, బాతుక శేఖర్, వరద నాగార్జున, సిద్దగోని మారయ్య, దామ మల్లేశం, గుండె మల్లేశం, కేసాని మల్లేశం, గోపాల్, మర్రి మహేందర్ తదితరులున్నారు.

# సన్నాహాక సభను జయప్రదం చేయండి


చౌటుప్పల్, జూలై 17 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా పెంచిన పెన్షన్లు వెంటనే అమలు చేస్తూ అందించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బర్రె శంకర్ డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 13న రాష్ట్ర స్థాయిలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం ఈ నెల 22న భువనగిరిలో చేయూత పెన్షన్ దారుల సన్నాహాక సభ నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ సన్నాహాయ సమావేశానికి మందకృష్ణ మాదిగ వస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్‌ను సాధించుకునేందుకు ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకరావడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్‌కుమార్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఎర్ర వీరన్న, సాయిరెడ్డి రాంరెడ్డి, బొబ్బిళ్ల అలివేలు, మారగోని అంజయ్య, గడ్డం ప్రభాకర్, జాల లింగస్వామి, రత్నం అనిల్‌కుమార్, ఎర్ర శంకర్, చీమకండ్ల శ్రీనివాస్, ఎర్ర గౌతం, దొనకొండ కిరణ్, కుంటి గణేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ వీడ్కోలు

మాడుగులపల్లి, జులై 17ప్రభాతవార్త



మాడుగులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసి బదిలి పై వెళుతున్న తిరుమల స్వామి ని,మండల పరిషత్ కార్యాలయం లో, ఆత్మీయంగా సన్మానించిన మండల పంచాయితీ కార్యదర్శులు, కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి జి వెంకటేశ్వర్లు, ఇంచార్జి ఎంపిడిఓ టీ సంగీత, ఏపిఓ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ మధు, ఏపిఎం, ఈజిఎస్ సిబ్బంది మొదలగువారున్నారు

# భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

మిర్యాలగూడ. జూలై 16 ప్రభాతవార్త



భూ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం బాధితులు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. బాధితులు ధైద రమణమ్మ, బుచ్చమ్మ, మల్లీశ్వరి లు తెలిపిన వివరాల ప్రకారం... అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇనాం భూములకు పట్టాలు ఇచ్చిందన్నారు. తాము భూములు ఎవరికి విక్రయించకున్నా అమ్మినట్టు తప్పుడు పత్రాలు సృష్టించి ఓ మాజీ బ్యాంకు ఉద్యోగి రెవెన్యూ అధికారులు కుమ్మక్కై ఏకపక్షంగా సర్వే జరిపి భూ ఆక్రమనకి యత్నిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతధికారులు స్పందించి భూ ఆక్రమణ దారులపై చర్య తీసుకోవాలని బాధిత కుటుంబాల వారు పురుగుమందు డబ్బాలతో ఆందోళన చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయురాలు.

తిరుమలగిరి జూలై 17 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంల ోని ప్రాథమిక పాఠశాల హేమ్లా తండాలో పని చేస్తున్న ప్రధానో పాధ్యాయురాలు ఏ దీపిక తన కుమారుని తాను చెప్పే పాఠశాలలోనే చేర్పించి తనతో పాటు రోజువారీగా తన పాఠశాలకు ఆర్టీసీ బస్సులో తీసుకువెళుతున్నది తన కుమారుడిని జై సన్ ని 4వ తరగతిలో ప్రభుత్వ పాఠశాల చేర్పించి సమాజంలో నలుగురికి ఆదర్శంగా నిలబడుతుంది. పలువురు తండావాసులు అంటున్నారు పతి ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చదివించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# వరుణ దేవుడు కరుణించాలని కోరుతూ వనదేవతలకి నీళ్ళు ఆరగింపు

రామన్నపేట, జూలై 17 ప్రభాతవార్త



వర్షాలు లేక పత్తి, వరి ఇతర పంటలు వేసుకోలేక, వానలు రాక వ్యవసాయం చేసుకోలేక వరుణదేవ కరునించమని కోరుకుంటూ మండ లంలోని జనంపల్లి గ్రామంలో గురువారం మహిళలు బతుకమ్మ ఆట అడి, వనదేవతలకి నీళ్ళు ఆరగింపు చేసి వేడుకున్నారు. ఇలా చేస్తే వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురుస్తాయని నమ్మకంతో ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. అనంతరం మహిళలు గ్రామంలోని కూడలిలో చుట్టు కాముడు వేస్తూ వరుణ దేవుడు, గంగమ్మ తల్లి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలకు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలి

మిర్యాలగూడ,జులై 17 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జిల్లా స్థాయి మొదలుకొని గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గ్రౌండింగ్ మొదలుకొని ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని చెప్పారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎంపీడీవో, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షి ంచారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిలలో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు వారి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలకు



లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని, ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి ,డిసిఓ పత్యా నాయక్, తహసిల్దార్ జావహర్ లాల్, ఎంపీడీవో, గృహ నిర్మాణ ఏ ఏ లు తదితరులు ఉన్నారు.

## పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కరరావు

భువనగిరి , జూలై 17 ప్రభాతవార్త:





(డబుల్ బెడ్ రూమ్) ఇళ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం భువనగిరి మండలంలోని సింగన్నగూడెం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతి లో ఉన్న పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పైప్ లైన్లు త్వరగా పూర్తిచేసి ప్రతి ఇంటికి కనెక్షన్లు ఇచ్చి నీటి సరఫరా అయ్యేలా చూడాలన్నారు. కరెంటు స్తంభాలకు కనెక్షన్లు ఇచ్చి ప్రతి ఇంటికి త్వరగా విద్యుత్ వచ్చేలా చూడాలన్నారు. డ్రైనేజీ, తదితర సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగం లోకి తేవాలన్నారు. అనంతరం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేసే విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. టీచర్లు చెప్పేది అర్థమవుతుందా అని అడిగి, అర్థం కాకపోతే ఒకటికి రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లౌడ్ రీడ్ తో బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు

## ఇళ్ల నిర్మాణంలో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే

భువనగిరి ,జూలై 17 ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు లు సంబంధిత అధికారులను ఆదేశించారు..గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో అన్ని మండలాల స్పెషల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్ లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లడుతూ.. అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ ఇందిరమ్మ ఇండ్లపై దృష్టి పెట్టాలన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు చేపట్టిన ఇండ్లు పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కట్టుకునే వాళ్లకి మట్టి, ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో యాదాద్రి భువనగిరి జిల్లాను అగ్రగామి గా ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు.లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని అధికారులను కోరారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లబ్ధిదారుల ఇండ్ల మంజూరీ చేసిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని విప్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జడ్పీ సీఈఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పీడీ విజయసింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాలుని కళ్యాణోత్సవం

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 17



నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో కొలువై ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో గురువారం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరింపజేసి మండపంలో వేంచేయింపచేసి శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవ కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో నిర్వహించారు.ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలి దంపతులు, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కళ్యాణోత్సవంను అర్చకులు కారంపూడి కృష్ణమాచారి మరియు అర్చక బృందం ఘనంగా నిర్వహించారు.కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు,దాతలు జమాల్పురం అనిల్ రమ్యశ్రీ దంపతులు దాతృత్వంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఐతరాజు రమేష్, సామ కొండల్ రెడ్డి, దోసపాటి విష్ణు, జనిగె భిక్షం,సాంబశివ, దాచేపల్లి రవి, రంగ కృష్ణయ్య,దోసపాటి రఘు, బండారు రమేష్, దోసపాటి వేణు, గర్రె వెంకన్న,బండారు శ్రీనివాస్, దూదిమెట్ల స్రవంతి, రాధారపు విజయలక్ష్మి, కొప్పు భాగ్యమ్మ,పాశం పూలమ్మ, దాచేపల్లి శ్రీదేవి, నల్లగొండ గీత,వడ్డెగోని నాగమణి, కవిత,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం ఏర్పాటు

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 17

నల్లగొండ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సంస్కృతిక విభాగం జిల్లా కమిటీ పూర్తి కార్యవర్గం నియామకం గురువారం జరిగినది.సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశురామ్ గౌడ్ , రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి పోలంపల్లి వినయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీని నిర్వహించారు. ఈ కమిటీకి సభాధ్యక్షులుగా నల్లగొండ జిల్లా సంస్కృతిక విభాగం అధ్యక్షురాలు వంగాల సుమలత గౌడ్ వ్యవహరించగా ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ విచ్చేసారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు మాట్లాడుతూ గౌడుల హక్కుల కోసం అనునిత్యం కొట్లాడుతూ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ముందుకు కొనసాగుతుందని, సంస్కృతిక విభాగాలు కూడా తోడుగా పోరాటం చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంస్కృతిక విభాగం విస్తృతంగా వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్,మహిళా విభాగం అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్,కార్యదర్శి అనంతుల నవ్య శ్రీ గౌడ్,గుండ్రాంపల్లి గ్రామ అధ్యక్షులు బొడిగె అంజయ్య గౌడ్ ,ప్రధాన కార్యదర్శి బొడిగె రవీందర్ గౌడ్ ,నల్గొండ జిల్లా సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శిగా అంతటి సధానందం గౌడ్ ,కోశాధికారిగా గంగపురం సాయి శశాంక్ గౌడ్ ని, కార్యదర్శిగా బొడిగె విజయ్ కుమార్ గౌడ్ ,ఉపాధ్యక్షురాలుగా మండలంలోని ఎనుగులదోరి గ్రామానికి చెందిన సముద్రాల మమత గౌడ్ ,ఉపాధ్యక్షులు గా అనంతుల నర్సింహా గౌడ్ , ప్రచార కార్యదర్శిగా కొయగూర హేమలత గౌడ్ , సంయుక్త కార్యదర్శులుగా బూరుగు గోపికృష్ణ గౌడ్ , గోపగోని అశోక్ గౌడ్ ,అనంతుల సైదులు గౌడ్, కొప్పు లింగయ్య గౌడ్, గుండు బుచ్చయ్య గౌడ్, పుట్ట మారయ్య గౌడ్ ,కొండ లింగయ్య గౌడ్ ,గుణగంటి శ్రీరాములు గౌడ్ , పెద్ది సుక్కయ్య గౌడ్,నర్సింగ్ అంజయ్య గౌడ్ ,నర్సింగ్ యాదమ్మ గౌడ్ ,మాదగోని అంజనేయులు గౌడ్ , మాదగోని అచ్చాలు గౌడ్ , మాదగోని సతీష్ గౌడ్ , కాసాని నాగరాజు గౌడ్ , సుంకరి చంద్రశేఖర్ గౌడ్, సురుగు కవిత గౌడ్ లను నియమించడం జరిగింది .

